Published from Kadapa

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com



అనుపల్లి శ్రీ గంగమ్మ తల్లికి సారె సమర్పించిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

కడప KADAPA | సంపుటి:01 Vol.No.01 | సంచిక:186 Issue No.186 | గురువారం Thursday | జూన్ 05, 2025 05 June 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor: Ankireddypalle Ramamohan Reddy | పేజీలు :8 Pages 8 | వెల:రూ 3/- Rs 3\-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana

# రాజకీయాలను ఎటు తీసుకెళ్తున్నారో అర్థం కావట్లేదు



-రాష్ట్రంలో ప్రమాదకర రాజకీయాలు నడుస్తున్నాయన్న చంద్రబాబు

- రాజకీయ నేతలు ఒకప్పుడు నేరస్థులను కలవాలంటే భయపడేవారని వ్యాఖ్య

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రాష్ట్రంలో ప్రమాదకర రాజకీయాలు నడుస్తున్నాయని మంత్రులతో ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఒకప్పుడు నేరస్థులను రాజకీయ నాయకులు కలవాలంటేనే భయపడేవారన్న చంద్రబాబు, ఇప్పుడు నేరస్థులను అడ్డం పెట్టుకునే రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. నేరస్థులకు తాము అండగా ఉన్నామని ప్రజలకు సందేశమిస్తూ రాజకీయాల్ని ఎటు తీసుకుపోతున్నారో అర్థం కావట్లేదని దుయ్యబట్టారు.

రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు. మంత్రులతో పలు విషయాలు చర్చించిన సీఎం చంద్ర బాబు, కూటమి ప్రభుత్వ ఏడాది పరిపాలన అంతా బాగుందన్నారు. మంత్రులు మరింత సమర్థంగా పని చేయాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారమే మన అజెండా కావాలని పిలుపునిచ్చారు. మరింత దూకుడు పెంచి ప్రజల్లో మమేకం కావాలని సీఎం మంత్రులకు దిశానిర్దేశం చేశారు.తప్పు చేసినవారు శిక్ష నుంచి తప్పించుకోలేరు: అదే సమయంలో గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో తప్పులు చేసిన పెద్దలు ఇంకా బయటే తిరగటం సబబు కాదని పలువురు మంత్రులు అభిప్రాయపడ్డారు.

ఏ తప్పూ చేయకుం డానే తెలుగుదేశం నాయకుల్ని జైలుకు పంపారని మంత్రి సంధ్యారాణి అన్నారు. తప్పు చేసిన వారు శిక్ష నుంచి తప్పించుకోలేరన్న చంద్రబాబు, వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో మనల్ని అన్యాయంగా వేధించారని, మనమూ వేధించటం సరికాదన్నారు.

గత ప్రభుత్వ అవినీతి అక్రమాలపై పారదర్శక విచారణ జరుగుతోందన్నారు. నేరం రుజువయ్యాక ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని చంద్రబాబు తేల్చి చెప్పారు. తప్పు చేసిన వారిని శిక్షించటమే తమ విధానమన్న చంద్రబాబు, రాజకీయ కక్ష సాధింపులు మన ధోరణి కాదన్నారు. ఈ తేడాను ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు.

మిగతా 2లో

## కానిస్టేబుల్లకు పదోన్నతి

-సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశం

- సీఆర్డీఏ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు ఆమోదం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర మంత్రి వర్గం భేటీ జరిగింది. వివిధ సంస్థలకు చేసిన భూకేటాయింపులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అదే విధంగా సీఆర్డీఏ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఆమోదించారు. సత్ప్రవర్తన కలిగిన 17 మంది జీవిత ఖైదీల విడుదలకు ఆమోదం తెలిపిన మంత్రివర్గం, జైళ్లలో సంస్కరణలు తేవాలని నిర్ణయించారు.ఉద్దానం, కుప్పం రక్షితనీటి సరఫరాకు వయబిలిటీ గ్యాప్ ఫండ్ ఇచ్చేందుకు ఆమోదించారు.

మిగతా 2లో



## రాష్ట్రంలో 'వెన్నుపోటు దినం' విజయవంతం





- కూటమి పాలనపై పెల్లుబికిన ప్రజాగ్రహం

తాడేపల్లి వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన పార్టీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి

- అన్ని ప్రాంతాల్లో స్వచ్ఛందంగా ర్యాలీల్లో పాల్గొన్న ప్రజలు
- శాంతియుత ర్యాలీలను అడ్డుకునేందుకు ప్రభుత్వ కుట్రలు





2



- పలుచోట్ల పార్టీ నేతలను హౌస్ అరెస్ట్‌లు చేసి వేధించారు
- ఏడాది పాలనపై ప్రజల్లోని వ్యతిరేకతను చాటిన 'వెన్నుపోటు దినం': వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి

## వెన్నుపోటుకు బ్రాండ్ అంబాసిడర్ ఎవరో రాష్ట్రమంతా తెలుసు: షర్మిల

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-

వెన్నుపోటు అనే పదానికి జగన్ బ్రాండ్ అంబాసిడర్.... ఆ పదానికి పేటెంట్ హక్కులు కూడా ఆయనకే దక్కుతాయి" అంటూ ఏపీ కాంగ్రెస్ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన నేపథ్యంలో, ఇవాళ వైసీపీ వెన్నుపోటు దినం కార్యక్రమం నిర్వహించడంపై షర్మిల విమర్శనాస్త్రాలు సంధించారు.వైసీపీ నిర్వహించే 'వెన్నుపోటు దినం' కార్యక్రమానికి ఎలాంటి అర్థం లేదని, రక్త సంబంధాన్ని అడ్డుపెట్టుకొని అవసరాలకు, పాదయాత్రలకు వాడుకొని వెన్నుపోటు పొడిచిన చరిత్ర ఎవరిదో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసునని ఆమె పరోక్షంగా జగన్‌ను ఉద్దేశించి చురకలంటించారు.ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తుంటే, వాటిపై విపక్ష నేతగా పోరాడాల్సిన జగన్ పూర్తిగా విఫలమయ్యారని షర్మిల విమర్శించారు. "ఏడాది కాలంగా చంద్రబాబు ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలను అమలు చేయకుండా ప్రజలను వెన్నుపోటు పొడుస్తుంటే, మళ్లీ అరచేతిలో వైకుంఠం చూపిస్తూ, పథకాలు అమలు చేయకుండా కాకమ్మ కథలు చెబుతుంటే, ప్రజల పక్షాన ప్రశ్నించాల్సిన ప్రతిపక్ష నేత జగన్ అసెంబ్లీకి వెళ్లకుండా, కూటమి హామీలపై గళం విప్పకుండా ఇంట్లో ప్రెస్ మీట్‌లు పెట్టి ప్రతిపక్ష హోదా కోసం మారాం చేయడం కూడా వెన్నుపోటే" అని ఆమె



ఘాటుగా వ్యాఖ్యా నించారు. లిక్కర్ స్కాంకు మీరే ఆద్యుల ని కూటమి దర్యాప్తు చేస్తుంటే, ఆన్‌లైన్‌లో కాకుండా నగదు రూపంలో జరిగిన మద్యం అమ్మకాలపై అసెంబ్లీ సాక్షిగా విచారణకు సిద్ధమని చెప్పే దమ్ము లేకుండా నిరసనలు చేయడం "దొంగే... దొంగ దొంగ అని అరిచినట్లుంది" అని షర్మిల తప సోదరుడు జగన్‌ను ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇక, చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఏడాది పాలనను 'ఆంధ్రప్రదేశ్ ప్రజా వంచన దినం'గా షర్మిల అభివర్ణించారు. మోదీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్ కలిసి రాష్ట్ర ప్రజలను నమ్మించి మోసం చేసిన రోజు ఇది అని ఆమె తీవ్ర ఆరోపణలు చేశారు. "పునర్ నిర్మాణం పేరుతో సంవత్సరం పాటు కాలయాపన చేసి, రాష్ట్రాన్ని గాడిన పెడుతున్నామంటూ ప్రజల చెవుల్లో కాలీఫ్లవర్లు పెట్టారని మండిపడ్డారు.



# ఎన్నాళ్ళకెన్నాళ్లకు...!

# థ్యాంక్యూ.. థ్యాంక్యూ ఎంపీ సర్

**అనంతపురం - కె.ఎస్.ఆర్. బెంగళూరు మెమూ రైలు ప్రారంభంతో అనంత వాసుల్లో హర్షం**

**నెరవేరిన జిల్లా వాసుల చిరకాల వాంఛ**

**ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ., రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా, ప్రముఖులు**

**- అనంతపురం నుంచి ప్రసన్నాయన పల్లి రైల్వే స్టేషన్ వరకు రైలులో ప్రయాణించిన ఎంపీ, ఎమ్మెల్యేలు, రైల్వే అధికారులు**

ప్రజాభూమి, అనంతపురము

ఎన్నాళ్ళకెన్నాళ్లకు... మా కల నెరవేరింది.. థ్యాంక్యూ.. థ్యాంక్యూ ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ సార్.." అంటూ అనంతపురం జిల్లా వాసులు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతపురం రైల్వేస్టేషన్ నుంచి బువారం అనంతపురం - కె.ఎస్.ఆర్. బెంగళూరు

మిగతా 2లో



ప్రజాభూమి

## రాజకీయాలను ఎటు తీసుకెళ్తున్నారో అర్థం కావట్లేదు

మొదటిపేజీ తరువాయి

నేరస్థుల్ని ఏకం చేస్తున్న జగన్: విజయ్ మాల్యా లాంటి ఆర్థిక నేరగాళ్లు దేశం విడిచి వెళ్లిపోయారని, అదే కోవకు చెందిన జగన్ రాష్ట్రంలోనే ఉంటూ ఇతర నేరస్థుల్ని ఏకం చేస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్వజమెత్తారు. రాజకీయ ముసుగు తొడుక్కున్న ఒక నేరస్థుడు ఇతర నేరస్థులందరికీ అండగా నిలుస్తానంటున్నాడని దుయ్యబట్టారు. ఇది ఏ తరహా రాజకీయమో ప్రజలే అర్థం చేసుకోవాలన్నారు.పవన్‌తో ఏకాంతంగా మాట్లాడిన సీఎం చంద్రబాబు: కేబినెట్ ముగిశాక మంత్రులతో కలిసి సీఎం చంద్రబాబు నాయుడు భోజనం చేశారు. అదే విధంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో సీఎం చంద్రబాబు కాసేపు ఏకాంతంగా మాట్లాడారు. కడప మహానాడు నిర్వహణపై మంత్రులతో చర్చించిన సీఎం చంద్రబాబు, ఈసారి మహానాడు ఆహ్లాదకర వాతావరణంలో బాగా జరిగిందని అన్నారు. కూటమి ప్రభుత్వం పట్ల ప్రజల సానుకూలతను మహానాడు చాటి చెప్పిందని తెలిపారు.

# సంపాదకీయం

## తెలుగు చెల్లెళ్లు కవిత.. షర్మిల.. అదేంటో అన్నీ మూడక్షరాలే!



తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో తండ్రుల వారసత్వంగా ఎదిగిన కుమారులు ఉన్నారు కానీ.. కుమార్తెలు చాలా తక్కువ. కానీ, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత, దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారాల తనయ వైఎస్ షర్మిలలు మాత్రం తండ్రులు వారసత్వాన్ని ఘనంగా కొనసాగించాలని నిర్ణయించుకున్నారు. ఇద్దరూ తమ తండ్రులకు ముద్దుల కూతుళ్లే. ఇద్దరూ ఒకప్పుడు అన్నలకు గారాల చెల్లెళ్లే. ఇప్పుడు విభేదించడంలోనూ అదే పంథాలో వెళ్తున్నారు.పెళ్లి అయి దశాబ్దాలు గడిచినా పుట్టింటి పేరును కొనసాగిస్తూ వస్తున్నారు షర్మిల, కవితలు. ఇక ఈ ఇద్దరి విషయంలో మరో సారూప్యత మూడు అక్షరాలు. అది.. ఒకటీ రెండు అంశాల్లో కాదు.. పలు అంశాల్లో కావడం గమనార్హం. కల్వకుంట్ల కవిత.. పేరులో మూడు అక్షరాలు ఉండగా.. వైఎస్ షర్మిల పేరులోనూ అంతే. ఇద్దరి భర్తల పేర్లు కూడా ఒకటే.. అదీ ఒకే పేరునూ. షర్మిల భర్త పేరు అనిల్, కవిత భర్త పేరు కూడా అనిల్ కావడం గమనించదగ్గ విషయం.

కవిత తండ్రి పేరు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అయితే షార్ట్ కట్ లో కేసీఆర్ అని పిలుచుకుంటారు. షర్మిల నాన్న పేరు వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాగా.. వైఎస్సార్ అని వ్యవహరించేవారు. ఈ ఇద్దరి పేరులోనూ శేఖర్ ఉండడం మరో విషయం. కవిత అన్న కల్వకుంట్ల తారక రామారావును కేటీఆర్ ను సంబోధిస్తుండగా.. షర్మిల సోదరుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డిని జగన్ అని పిలుస్తుంటారు.ఈ పోలికల సంగతి పక్కనపెడితే షర్మిల, కవిత ఇద్దరూ తండ్రి వారసత్వంతో రాజకీయాల్లో ఎదగాలని ప్రయత్నిస్తున్నారు. తొలుత అన్నల బాటలోనే ఉన్నా.. ఇప్పుడు వారినే విభేదిస్తున్నారు. అన్న వైఎస్ జగన్ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు షర్మిల అడుగు బయటపెట్టి పాదయాత్ర చేశారు. తర్వాతి కాలంలో తీవ్రంగా విభేదించారు. సొంతంగా వైఎస్సార్ తెలంగాణ పార్టీ (వైటీపీ)ని స్థాపించారు. కాంగ్రెస్ లో విలీనం చేసి ప్రస్తుతం ఏపీ పీసీసీ అధ్యక్షురాలిగా ఉన్నారు. కవిత 20 ఏళ్ల కిందట తెలంగాణ జాగృతిని స్థాపించారు. ఉద్యమ సమయంలో ఆ సంస్థ పేరిట తెలంగాణ కల్చర్ వ్యాప్తికి తనవంతు ప్రయత్నాలు సాగించారు. తాజాగా జాగృతి సొంత కార్యాలయాన్ని తెరిచారు.కవిత ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్నారు. షర్మిలను కాంగ్రెస్ అధికారంలో ఉన్న కర్ణాటక నుంచి రాజ్యసభకు పంపుతారని ప్రచారం జరిగినా కార్యరూపం దాల్చలేదు...ఇదీ ఇద్దరు తెలుగు నాయకురాళ్ల విషయంలో సారూప్యత.

## ఎన్నాళ్ళకెన్నాళ్లకు...! థ్యాంక్యూ.. థ్యాంక్యూ ఎంపీ సర్

మొదటిపేజీ తరువాయి

(రైలు నం. 66560 అనంతపురం - కె.ఎస్.ఆర్. బెంగళూరు మెమూ) రైలు సర్వీస్ ప్రారంభమైంది. ఈ రైలును జెండా ఊపి ప్రారంభించే కార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ., రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా, అహుడా చైర్మన్ టి.సి.వరుణ్, తదితరులు పాల్గొన్నారు. రైలును ప్రారంభించిన అనంతరం అనంతపురం రైల్వే స్టేషన్ నుంచి ప్రసన్నాయనపల్లి రైల్వేస్టేషన్ వరకు రైలులో ఎంపీ, ఎమ్మెల్యే, రైల్వే అధికారులు ప్రయాణించారు. ఈ నేపథ్యంలో అనంతపురం జిల్లా వాసు లు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణకు, రైల్వే ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ కు, సహకరించిన రాష్ట్రపతి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలకు అనంతపురం జిల్లా ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు. కాగా, రైలు ప్రారంభోత్సవం అనంతరం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, అనంతపురం నుంచి కె.ఎస్.ఆర్ బెంగళూరుకు రైలు ఏర్పాటు చేసే సువర్ణావకాశం తమకు లభించిందన్నారు. అనంతపురం నుంచి బెంగళూరుకు ఉద్యోగులు, వ్యాపారులు, రోగులు, విద్యార్థులు కేవలం 50 రూపాయలతో వెళ్ళవచ్చన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర రైల్వే శాఖ మంత్రులు అశ్విని వైష్ణవ్, వి.సోమన్న సహకారంతో అనంతపురం నుంచి కె.ఎస్.ఆర్. బెంగళూరుకు రైలును విజయవంతంగా ఏర్పాటు చేసుకున్నామని, ఇందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. గతంలో ఈ రైలు శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నుంచి బెంగళూరుకు వెళ్లేదని, వెస్ట్రన్ రైల్వే ఆధ్వర్యంలో ఉన్న పుట్టపర్తి - బెంగుళూరు నుంచి, సౌత్ సెంట్రల్ రైల్వే ఆధ్వర్యంలో అనంతపురం నుంచి రైలు ఏర్పాటు చేయాలంటే ప్రత్యేకంగా పైలట్ కావాల్సి ఉందని చెప్పారని, ఈ విషయమై రైల్వే మంత్రి సోమన్నతో మాట్లాడి తే, ఆయన రైల్వే అధికారులతో మాట్లాడి రైల్వే కోర్టుకు వెళ్లారని, తాము పట్టుదలతో అనంతపురం-బెంగళూరు రైలు పోరాడి సాధించుకున్నామన్నారు. ఎంతో కష్టసాధ్యమైన పనిని ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రులు, రెండు ప్రాంతాల రైల్వే అధికారుల సహకారంతో ఏర్పాటు చేసుకున్నామని, ఈ రైలు ఈ ప్రాంత వాసులకు ఎంతో ఉపయోగకరమన్నారు. గతంలో 8 బోగిలతో నడుస్తుండగా, ఇప్పుడు 12 బోగిలతో అనంతపురం నుంచి బెంగళూరుకు రైలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గుంతకల్లు నుంచి బెంగళూరుకు కూడా ట్రైన్ ఏర్పాటు చేస్తే బాగుంటుందని ఎంపీ కోరారు.

ఈ రైలు ఏర్పాటు చేయడం పట్ల నగరవాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. తమ ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయిందని, ప్రజల సంక్షేమం, అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టబడి ఉందన్నారు. ఇప్పటికే పెన్షన్, గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని, తల్లికి వందనం, ఇతర పథకాలు కూడా అమలు చేస్తామన్నారు. జిల్లాలో మరిన్ని పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని, ఇందుకు జిల్లా కలెక్టర్ బాగా పని చేస్తున్నారన్నారు. కేంద్రం గుంతకల్లు డివిజన్ కి రూ.500 కోట్లను కేటాయించారని, అనంతపురం రైల్వేస్టేషన్లో అభివృద్ధి పనులను రూ.50 కోట్లతో చేపడుతున్నారని, ధర్మవరం, తాడిపత్రి, గుంతకల్లు, హిందూపురం రైల్వే స్టేషన్ల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతపురం స్టేషన్ లో త్వరలోనే వాటరింగ్ ఫెసిలిటీఅనంతపురం రైల్వే స్టేషన్ లో త్వరలోనే వాటరింగ్ ఫెసిలిటీ ఏర్పాటు చేయాలని డిఆర్ఎంకి ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ సూచించారు. అనంతపురం మీదుగా విజయవాడ నుంచి బెంగళూరుకు వందే భారత్ ఎక్స్ప్రెస్ ట్రైన్ ని ఏర్పాటు చేయాలని కోరుతున్నామన్నారు. యశ్వంతపూర్ నుంచి మచిలీపట్నం వెళ్లే మచిలీపట్నం ఎక్స్ప్రెస్ ప్రతిరోజు వెళ్లేలా చూడాలని, యశ్వంతపూర్ నుంచి హజరత్ నిజాముద్దీన్ వెళ్లే రాజధాని ఎక్స్ప్రెస్ అనంతపురంలో నిలపాలని, ధర్మవరం నుంచి మచిలీపట్నం వెళ్లే ఎక్స్ప్రెస్ యాడికి మండలం రాయల్ చెరువులో నిలపాలని, యశ్వంతపూర్ నుంచి లాతూర్ రోడ్ కు వెళ్లే ఎక్స్ప్రెస్ అనంతపురంలో నిలపాలని, యశ్వంతపూర్ నుంచి బీదర్ వెళ్లే ఎక్స్ప్రెస్ అనంతపురంలో నిలపాలని, ఇందుకు రైల్వే అధికారుల కృషి చేయాలని సూచించారు. గార్లదిన్నె మండలంలోని గార్లదిన్నె నుంచి పెనకచెర్లకు వెళ్లే రోడ్డులో, అనంతపురం - ఎద్దులపల్లికి వెళ్లే రోడ్ లో, కొండాపురం క్రాస్ నుంచి పామిడి మండలం వెళ్లేదారిలో అండర్ పాస్ ఏర్పాటు చేయాలని కోరారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ, పండుగ వాతావరణంలో అనంతపురం - కె.ఎస్.ఆర్ బెంగళూరు రైలు ప్రారంభించుకుంటున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వ ర్యంలోని ప్రభుత్వం వచ్చి ఒక సంవత్సరం అయ్యిం దని, ఈ సందర్భంగా ఈరోజు ఈ కార్యక్రమం చేయడం సంతోషకరమన్నారు. అనంతపురం, హిందూ పురం ఎంపీలు అంబికా లక్ష్మీనారాయణ, పార్థసారథి పార్లమెంట్ లో మాట్లాడారని, ఎన్నో ఏళ్ల కల అయిన అనంతపురం నుంచి బెంగళూరుకి రైలు వచ్చేలా కృషి చేశారన్నారు. ఈ రైలులో కేవలం 50 రూపాయలతో బెంగళూరుకు వెళ్ళవ చ్చని, ఈ రైలు వచ్చేందుకు ఎంతగానో కృషి చేసిన ఎంపీ అంబికాకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతపురం నుంచి సాయంత్రం కూడా బెంగళూరుకి రైలు ఏర్పాటు చేసేలా కృషి చేయాలని, ఈ విషయమై పార్లమెంట్ లో మాట్లాడాలన్నారు. అలాగే అనంతపురం నుంచి విజయవాడకు వెళ్లాలంటే ఇబ్బందిగా ఉందని, విజయవాడకు వెళ్లాలంటే ఇక్కడి నుంచి ప్రత్యే కంగా రైలు ఏర్పాటు చేయాలని, ఉన్న రైలుకు ప్రత్యేకంగా రెండు బోగీలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో ఆర్డీఓ కేశవనాయుడు, అర్బన్ బ్యాంక్ చైర్మన్ మురళి, డీసీఎంఎస్ చైర్మన్ నెట్టెం వెంకటేశ్వర్లు, వాల్మీకి సంఘం డైరెక్టర్ ఈశ్వర్, మెడికల్ బోర్డు మెంబర్స్ రమణ, నరసింహులు, సౌత్ సెంట్రల్ రైల్వే డీజీఎం ఉదయ్ నాథ్, రైల్వే సీనియర్ డీసీఎం మనోజ్, సీనియర్ డిఓఎం శ్రవణ్ కుమార్, సీనియర్ డిఈఈ / టిఆర్డి సుదర్శన్ రెడ్డి, ఎడిఆర్ఎం సుధాకర్, రైల్వే స్టేషన్ మాస్టర్ అశోక్ కుమార్, స్టేషన్ ఎస్సిఈ మెంబర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుళ్లకు పదోన్నతి

మొదటిపేజీ తరువాయి

248 మంది కానిస్టేబుళ్లకు పదోన్నతి కల్పించే ప్రతిపాదనకు, వైఎస్సార్ కడప జిల్లాగా మారుస్తూ తెచ్చిన జీవోకు కేబినెట్ సమావేశంలో ఆమోదముద్ర వేశారు. పోలీసు అకాడమీకి అదనంగా 94.45 ఎకరాలు ఇచ్చేందుకు నిర్ణయించారు.పరిశ్రమలకు సంబంధించి 2025 చట్టంలో పలు నిబంధనల సవరణలపై చర్చించారు. మహిళలు రాత్రిపూట కూడా పనిచేసే చట్టసవరణకు ఆమోదించారు. రాత్రిపూట పనిచేసే మహిళలకు భద్రత, రవాణా సౌకర్యాలు కల్పించాలని, పరిశ్రమలు, కార్పొరేట్ రంగంలో పనిచేసేందుకు మహిళలకు అవకాశం కల్పించాలని నిర్ణయం తీసుకున్నారు.రక్షితనీటి సరఫరాకు శ్రీకాకుళంలో రూ.5.75 కోట్ల వయబిలిటీ గ్యాప్ ఫండ్‌కు ఆమోదం తెలిపిన మంత్రివర్గం, కుప్పం నియోజకవర్గంలో రూ.8.22 కోట్లు వయబిలిటీ గ్యాప్ ఫండ్ విడుదల చేయాలని నిర్ణయించారు. పలు సంస్థలకు భూకేటాయింపులు, రాయితీల కల్పనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఏడాదిలో 25 మంత్రివర్గ సమావేశాలు జరిపినందుకు సీఎంకు కేబినెట్ అభినందనలు తెలిపింది.ప్రతీ జీవోను జాగ్రత్తగా గమనించాలి: తుని రైలు ప్రమాదం కేసు అంశం మంత్రివర్గంలో ప్రస్తావనకు వచ్చింది. ప్రతీ జీవోను జాగ్రత్తగా గమనించాలని సీఎం చంద్రబాబు మంత్రులకు దిశానిర్దేశం చేశారు. పొరపాటు జరిగాక సరిదిద్దుకోవటం కంటే ముందే జాగ్రత్త పడాలని సూచించారు. ఈ తరహా పరిణామాలు మళ్లీ పునరావృతం కాకూడదని స్పష్టం చేశారు. జరిగిన పొరపాటుకు హోంశాఖ కార్యదర్శి సీఎంకు క్షమాపణలు చెప్పారు.

కేంద్రం నుంచి సానుకూల స్పందన: పోలవరం - బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టుపై కేంద్రం నుంచి సానుకూల స్పందన వస్తోందని మంత్రివర్గ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఈ ప్రాజెక్టుకు నిధుల సమీకరణ కూడా జరుగుతోందని చెప్పారు. అమరావతిలో చేపట్టే క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీ భవనాల డిజైన్లు చూడాలని పవన్ కల్యాణ్‌ను సీఎం కోరారు. తిరుపతిలో సినీతారలతో యోగా కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. ఈ నెల 15వ తేదీని ఇందుకు పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు.

ప్రతి జిల్లా కేంద్రంలో పీ-4 కార్యాలయం: పీ4 సక్రమ అమలుకు ప్రతీ నియోజకవర్గంలో ఒక కార్యాలయం ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారు. పీ4 విధానం ప్రజల్లోకి మరింతగా వెళ్లేలా చర్యలు ఉండాలని సీఎం సూచించారు.

ఈ నెల 12వ తేదీలోగా ప్రతీ జిల్లా కేంద్రంలో ఒక పీ4 కార్యాలయం ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీ పైనా ప్రజల్లో అవగాహన పెంచాలని తెలిపారు. 8 గంటల్లో చేసే పనిని క్వాంటంమ్ కంప్యూటింగ్ వ్యాలీ ద్వారా 12 నిమిషాల్లోనే పూర్తి చేయవచ్చని సీఎం వ్యాఖ్యానించారు. క్వాంటంమ్ వ్యాలీ అందుబాటులోకి వస్తే పనివేగం పెరిగి సమయం కలిసి వస్తుందని వెల్లడించారు.

## రాష్ట్రంలో 'వెన్నుపోటు దినం' విజయవంతం

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:-

కూటమి ప్రభుత్వ మోసాలను ప్రశ్నిస్తూ వైయస్ఆర్‌సీపీ నిర్వహించిన 'వెన్నుపోటు దినం' విజయవంతం అయ్యిందని వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి వెల్లడించారు. తాడేపల్లి వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల హామీలను నెరవేర్చకుండా కూటమి ప్రభుత్వం ఏడాది కాలంగా ప్రజలకు చేసిన మోసాన్ని ప్రశ్నిస్తూ వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ 'వెన్నుపోటు దినం'కు పిలుపునిస్తే, అందులో అన్ని వర్గాలు భాగస్వాములయ్యాయని తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి ర్యాలీల్లో పాల్గొని ఈ ప్రభుత్వ మోసపూరిత వైఖరిపై తమ ఆగ్రహాన్ని ప్రదర్శించారని అన్నారు. ఈ శాంతియుత ర్యాలీలను అడ్డుకునేందుకు కూటమి ప్రభుత్వం కుట్రలు చేసి పలువురు నాయకులను హౌస్ అరెస్ట్‌ల పేరుతో వేధించిందని మండిప డ్డారు. ఇంకా ఆయనేమన్నారంటే...చంద్రబాబు మూడు పార్టీలను కూడగట్టుకుని కూటమి పేరుతో అమలు చేయలేనని ముందే తెలిసినా కూడా పలు హామీలను ప్రజల ముందు పెట్టి, అన్ని శక్తులను కూడగట్టుకుని అధికారంలోకి వచ్చారు. ప్రజలను భ్రమల్లో పెట్టి అధికారంలోకి వచ్చి ఏడాది కాలం అయ్యింది. ఏడాదిలోనే కూటమి ప్రభుత్వం, ముఖ్యంగా చంద్రబాబు ప్రజల్లో విపరీతమైన వ్యతిరేకతను మూటగట్టుకున్నారు. దీనికి నిదర్శనే వైయస్ఆర్‌సీపీ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు, ప్రజలు పాల్గొన్న నిరసన ర్యాలీలు. 2019లో ఇదే పరిస్థితిని తెలుగుదేశం ప్రభుత్వం ఎదుర్కొంది. ఆనాడు వైయస్ఆర్‌సీపీ ఒంటరిగా పోటీ చేసి 151 సీట్లు గెలుచు కుంది. తరువాత వచ్చిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. కానీ కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో ప్రజల నుంచి వచ్చిన ఈ తాజా నిరసనలు దేనికి సంకేతమో చంద్రబాబు గుర్తించాలి. - ఎప్పుడూ ప్రజలతోనే వైయస్ఆర్‌సీపీ 2019లో వైయస్ జగన్ ఘన విజయం సాధించి, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. ఆనాడు టీడీపీని జనం కూకటివేళ్ళతో సహా పెకిలించివేశారు. ఆ సందర్భంగా దాదాపు రెండుమూడేళ్ళ పాటు ఆ పార్టీ నాయకులు ఎక్కడ ఉన్నారో కూడా ఎవరికీ తెలియదు. అలాగే 2024 లో జరిగిన ఎన్నికల్లో వైయస్ఆర్‌సీపీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. ఈ ఓటమితో వైయస్ఆర్‌సీపీ ప్రజలకు ముఖం చాటేయలేదు. ఓటమి నుంచి బయటకు వచ్చి వైయస్ఆర్‌సీపీ ప్రజల పక్షాన బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా నిలబడింది. ఈ తేడాను ప్రజలు అర్థం చేసుకున్నారు. ప్రజల్లో ఉండటం అనేది ఏ రాజకీయ పార్టీకి అయినా ప్రధానమైన ప్రాతిపాదిక. దీనిని వైయస్ఆర్‌సీపీ ఏర్పాటైన నాటి నుంచి తూచా తప్పకుండా అనుసరిస్తోంది. గత ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేసిన పార్టీగా, వివిధ రంగాల్లో సమగ్ర అభివృద్దిని, గుడ్‌గవర్నెన్స్‌ను, విద్యా, వైద్యం, వ్యవసాయ రంగాలపై ప్రత్యేక దృష్టి, మానవ వనరులను ప్రోత్సహించేలా వైయస్ఆర్‌సీపీ పాలన సాగింది. అలాగే పోర్ట్‌ల వంటి కీలకమైన ప్రాజెక్ట్‌లను రెండుళ్ళ కోవిడ్ కాలాన్ని తీసేస్తే, మూడేళ్ళలో దాదాపు పదిహేను సంవత్సరాల ప్రగతిని చూపించిన ఘనత వైయస్ జగన్ గారిదే. అధికారంలో ఉన్నప్పుడు ప్రజల గురించి పనిచేసింది. నేడు ప్రతిపక్షంలో ఉన్నా కూడా ప్రజలకు ఎప్పుడూ దూరం కాలేదు. అందుకే వైయస్ఆర్‌సీపీ ఇచ్చిన వెన్నుపోటు దినంకు ప్రజల నుంచి ఇంత స్పందన వచ్చింది.ఎన్నికల హామీలను గాలికి వదిలేశారు 2019-24 మధ్య రైతులు, విద్యార్థులు, మహిళలు, ఇలా ఏ రంగంలో అయినా ఏదైనా సమస్య ఏర్పడినప్పుడు వైయస్ జగన్ గారి ప్రభుత్వం తక్షణం స్పందించింది. నిరంతరం అధికార యంత్రాంగాన్ని మోటివేట్ చేస్తూ, పాలనను చురుగ్గా నడిపించారు. సమస్యలను పరిష్కరించే వరకు విశ్రమించలేదు. కానీ నేడు అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ప్రజల గురించి ఆలోచనే చేయడం లేదు. ఎక్కడా ప్రజాసమస్యల గురించి మాట్లాడటం, వాటి పరిష్కారాన్ని ఎటువంటి ప్రయత్నం చేయడం లేదు. ఇచ్చిన హామీలను గాలికి వదిలేశారు. ఎన్నికల హామీలను బాండ్ పేపర్ మాదిరిగా రాసి, సంతకాలు చేసి ప్రతి ఇంటికీ పంచారు. అందుకే బకాయిలతో సహా ప్రజలకు మీరు ఇస్తామని చెప్పిన పథకాల సొమ్మును ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. అర్హత ఉన్న ప్రతి కుటుంబంకు, 50 లక్షల మంది రైతులకు, 66 లక్షల మంది పెన్షనర్లకు, 80 లక్షల మంది విద్యార్థులకు ఇలా అనేక వర్గాలకు చెందిన లబ్ధిదారులకు ఇస్తామన్న పథకాలను చేరువ చేయాలి. ఇప్పటికే ఏడాదిలోనే నాలుగు లక్షల పెన్షన్లు రద్దు చేశారు. మిగిలిన పథకాల అమలు ఎప్పుడో తెలియదు. అయిదేళ్ళ పాటు మమ్మల్ని ప్రజలు ఏమీ చేయలేరనే దీమాతో చంద్రబాబు ఉన్నారు. రికార్డు స్థాయిలో రూ.1.51 లక్షల కోట్లు అప్పులు చేశారు. ఈ అప్పుల సొమ్ము ఏం చేస్తున్నారో తెలియదు. వైయస్ జగన్ తెచ్చిన అప్పులు ప్రజలకు ఎలా పంపిణీ చేశారో, ఏ స్కీంల కింద ఇచ్చారో చాలా స్పష్టంగా లెక్కలు ఉన్నాయి. కానీ చంద్రబాబు హయాంలో ఇటువంటి ఏ లెక్కా లేదు. దీనిపైన కూడా ప్రజలు కడుపుమండి నిరసనల్లో పాల్గొన్నారు. - అనేక చోట్ల ఆటంకాలు కల్పించారుఈ శాంతియుత నిరసనలు కూడా జరగనివ్వకుండా అనేక ఆటంకాలు కల్పించారు. నిరసన కార్యక్రమాలు ఎలా చేయాలి, ఎక్కడి నుంచి ర్యాలీలు చేయాలో కూడా పోలీసులే నిర్ధేశిస్తున్నారు. మాజీ మంత్రి అంబటి రాంబాబును ఇంట్లోంచి బయటకు రానివ్వకుండా అడ్డుకున్నారు. ఆయనపై పోలీసులు దౌర్జన్యంగా వ్యవహరించారు. నిరసనలు తెలిపే హక్కు ప్రజలకు, ప్రజాసంఘాలకు ఉంటుంది. దానిని అడ్డుకునే హక్కు పోలీసులు ఎవరిచ్చారు? వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వ హయాంలో మొదటి మూడేళ్ళలో కనీసం టీడీపీ నాయకులే కనిపించేవారు కాదు, ఏకంగా ఆ పార్టీ నాయకుడు చంద్రబాబు కూడా హైదరాబాద్ నుంచే వీడియో కాన్ఫరెన్స్‌లు నిర్వహించారు. కానీ ఈ రోజు వైయస్ఆర్‌సీపీ బలంగా ప్రజల్లోకి వెళ్లి, ప్రజల పట్ల బాధ్యతగా, నిబద్ధతగా, అందుబాటులో ఉండాలని, జవాబుదారీతనంతో ఉండాలనే లక్ష్యంతో పనిచేస్తోంది. ఇప్పటికైనా చంద్రబాబుకు ఒక అవకాశం ఉంది. ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి. ప్రజలతో అసలు సంబంధం లేకుండా రాజకీయం చేయాలనే లక్ష్యంతోనే చంద్రబాబు పాలన సాగుతోంది. ఈ రోజు వైయస్ఆర్‌సీపీ నిర్వహించిన వెన్నుపోటు దినం ఈ ప్రభుత్వంపై ఒక అంకుశం. చంద్రబాబు పొడిచిన వెన్నుపోటును ప్రజలు మరిచిపోతారా? 1995లో సొంత మామకు వెన్నుపోటు పొడిచారు, ఈ సారి ఏకండా ఏపీ ప్రజలందరికీ వెన్నుపోటు పొడిచారు. ఈ విషయాన్ని ప్రజలే నిర్ధారిస్తున్నారు.

అమరావతి పేరుతో స్వర్గాన్ని సృష్టిస్తున్నాను అని రాష్ట్రం బయట అందరినీ నమ్మించగలరేమో కానీ, ఈ రాష్ట్రంలోని ప్రజలను అలా నమ్మించలేరు. రాష్ట్రంలోని పేదలకు వైయస్ జగన్ పాలనలో అందించిన సంక్షేమాన్ని కూడా చంద్రబాబు దూరం చేశారు.- కూటమి పార్టీలు ప్రజల్లోకి వెళ్ళి పండుగ చేసుకోండి సంక్రాంతి, ఉగాది, దీపావళి కలిపి ఈ రోజు జరుపుకోవాల్సిన సందర్భం ఇది అని తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతున్నారు. ప్రజలు అంత సంతోషంగా ఉంటే, ప్రజల్లోకి వెళ్లి సంబరాలు జరుపుకోవచ్చు. నిజంగా పండుగ జరిగే సందర్భమే అయితే రేషన్ షాప్‌ల వద్దకు వెళ్ళి చూస్తే తెలుస్తుంది. వృద్దులు, వికలాంగులు నిత్యావసర వస్తువుల కోసం ఎలా క్యూలైన్లలో నిలబడి ఇబ్బంది పడుతున్నారో కనపిస్తుంది. ప్రజలకు ఇంటి వద్దకే రేషన్ సరు పాయాన్ని వైయస్ జగన్ అందిస్తే, దానిని తొలగించి, ప్రజలను రోడ్లపై నిలబెట్టి, సరుకుల పంపిణీ కోసం గంటల కొద్ది వేచి ఉండే వ్యవస్థను తీసుకువచ్చారు. వృద్దులు, వికలాంగులు ఎలా క్యూలై న్లలో నిలబడుతున్నారో మీడియాలో వచ్చిన ఫోటోలు చూస్తే తెలుస్తుంది. అక్కడికి వెళ్ళి వారితో పండుగ సంబరాలు జరుపు కోండి. అలాగే ప్రభుత్వ ఆసుపత్రులు, విద్యాసంస్థలు, పేదలు ఉండే వాడల వద్దకు వెళ్ళి కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది సందర్భంగా సంక్రాంతి జరుపుకుందామని పిలుపు ఇవ్వండి, ప్రజలు ఏ మేరకు అంగీకరిస్తారో తెలుస్తుంది.

# ప్రతి కుటుంబం ముఖ్యం-మీ అభిప్రాయం మార్గదర్శనం

## - ఈ నెల 20లోగా జనాభా నిర్వహణ విధానంపై ఆలోచనలు పంచుకోండి

### - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

రాష్ట్రంలో జనాభా సమతుల్యత లక్ష్యంగా జనాభా నిర్వహణ విధానం (పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ)పై రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోందని.. విధాన రూపకల్పనలో ప్రజలను భాగస్వామ్యం చేసేందుకు ప్రణాళిక శాఖ ద్వారా అభిప్రాయాలు సేకరిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి తొమ్మిది ప్రశ్నలకు సంబంధించి విలువైన అభిప్రాయాలను ఈ నెల 20వ తేదీలోగా పంచుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కుటుంబ అభివృద్ధికి దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందిస్తోందని, రాష్ట్రంలో వేగంగా మారుతున్న జనాభా మార్పులను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక జనాభా నిర్వహణ విధానాన్ని రూపొందించే యోచనలో ఉన్నట్లు వివరించారు. మారుతున్న ప్రజల అవసరాలు, ఆశయాలకు అనుగుణంగా ప్రత్యేక వ్యూహాలు, విధానాలు రూపొందించడంపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలు తమ అభిప్రాయాలను పంచుకొని, రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తు నిర్మాణంలో భాగస్వాములు కావాలని కలెక్టర్ లక్ష్మీశ పిలుపునిచ్చారు.

# నిరసన ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్న వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం మహిళా విభాగం అధ్యక్షురాలు పేడాడ రమణికుమారి

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



పార్టీ అధ్యక్షులు వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు విశాఖపట్నం జిల్లా పార్టీ అధ్యక్షులు కె.కె రాజు , సమన్వయకర్తలు శ్రీ వాసుపల్లి గణేష్ కుమార్ గారు,మొల్లి అప్పారావు ఆధ్వర్యంలో ప్రజలకు హామీలు ఇచ్చి వాటిని గాలికి వదిలేసి చంద్రబాబు చేసిన మోసాలు, అరాచకాలు,అన్యాయాలపై వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విశాఖపట్నం జిల్లా పరిషత్తు జంక్షన్ నుండి జిల్లా కలెక్టర్ల వారి కార్యాలయం కు వెన్నుపోటు దినం అని నిరసన ర్యాలి జరిగింది.ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు గొల్ల బాబు రావు శాసనమండలి సభ్యురాలు మరియు వైఎస్ఆర్సిపి రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు వరుదు కళ్యాణి మాజీఎమ్మెల్యేలు, సమన్వయకర్తల, డిప్యూటీమేయం, కార్పొరేటర్లు, మాజీర్పొరేటర్లు,వార్డు అధ్యక్షులు,అనుబంధ సంఘాల అధ్యక్షులు సభ్యులు, రాష్ట్ర,పార్లమెంట్,సిటీ నాయకులు, మహిళా విభాగం నాయకులు,సీనియర్ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కమిషనర్ను మారుస్తే విశాఖ ప్రమాదకర పరిస్థితి చేరుకుంటుంది

## పోలీస్ కమిషనర్ను మార్చడానికి ఓ కీలక ఎమ్మెల్యే ప్రయత్నం
## సిపి ని బదిలీ చేయకుండా కొనసాగించాలి
## ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ విజ్ఞప్తి

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



పోలీస్ కమిషనర్ శంకభత్ర బాగ్చీ ని మార్చాలని ప్రయత్నం చేస్తున్నారని, అది ఎంత మాత్రం తగదని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ బుధవారం మధ్యాహ్నం భీమిలిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అన్నారు. ప్రస్తుత పోలీస్ కమిషనర్ వల్ల క్రైమ్ రేట్ తగ్గిందని, శాంతి భద్రతలు అదుపు లో ఉన్నాయని అన్నారు. సిపిని మరో రెండేళ్లు కొనసాగించాలి, ఇది ప్రజల అభీష్టం. విశాఖలోని ఒక కీలక తెలుగుదేశం ఎమ్మెల్యే సీపీని మార్చేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. విశాఖ లో ఈ ఎమ్మెల్యే, వారి అనుచరులు మాఫియాలా తయారయ్యి పోలీస్ స్టేషన్లను తమకు అనుకూలంగా మలుచుకుంటున్నారు. తనపై జరిగిన దాడి విషయం సిపి దృష్టికి తీసుకు వెళ్ళినప్పుడు ఆయన ఏసీపీకి చెప్పినప్పటికీ కేసు నమోదు చేయలేదని తెలిపారు. పోలీస్ కమిషనర్ ఆదేశాలను సైతం దిక్కరించే విధంగా ఈ ఎమ్మెల్యే ఆదేశాలిస్తున్నారు. ఈ సీపీ ని మార్చేస్తున్నామని అతను ప్రచారం చేసుకుంటున్నాడు. కాబట్టి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి విజ్ఞప్తి చేస్తున్నాం పోలీస్ కమిషనర్ ని మార్చకూడదు కొనసాగించాలి. ఈ సిపి వచ్చాక శాంతి భద్రతలు కంట్రోల్ లో ఉన్నాయి, ప్రజలందరికీ అందుబాటులో ఉంటున్నారు, ఫోన్ చేసిన స్పందిస్తున్నారు. ఈ సీపీని మారుస్తే విశాఖ ప్రమాదకర పరిస్థితి చేరుకుంటుంది ఆందోళన వ్యక్తం చేశారు. కొంతమంది రాజకీయ నాయకులు అనుచరులు సిపిని మారుస్తున్నామని ప్రచారం చేసుకుంటున్నారు. సిపిని కొనసాగించాలని ప్రజల ఆకాంక్ష అని తెలిపారు. ఎన్టీఆర్ **జయంతి పై వచ్చిన జీవో పై పల్లా పాత్ర ఏంటి ?**

ఎన్టీఆర్ జయంతిని ప్రభుత్వపరంగా నిర్వహించాలని విషయంపై వచ్చిన జీవో విడుదల విషయంలో ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ పాత్ర ఉందని ప్రచారం చేసుకుంటున్నారని, దీని పై నిజా నిజాలు ప్రభుత్వం ప్రకటించాలని కోరారు. వాస్తవానికి ఈ విషయంపై తెలుగు శక్తి మొదటి నుంచి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తామన్నారు. గత మూడు నెలలుగా ఈ విషయమే పోరాటం చేస్తున్నట్టు గుర్తు చేశారు. పల్లా అనుచరులు ఎమ్మెల్యే వల్లే ఎన్టీఆర్ జీఓ వచ్చినట్టు ప్రచారం చేసుకోవడం దుర్మార్గమన్నారు.

# మేనిఫెస్టో అమలుపై చర్చకు సిద్ధమా?వైసీపీకి గంటా సవాల్



ప్రజా భూమి విశాఖ ప్రతినిధి

మేనిఫెస్టో హామీల అమలుపై జర్నలిస్టుల సమక్షంలో చర్చకు సిద్ధమని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు వైసీపీకి సవాల్ విసిరారు. ఎం.వి.పి. కాలనీలోని నివాసంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల హామీలను అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని.. హామీలను అమలు చేయకుండా ప్రజలను వంచించిన జగన్మోహన్ రెడ్డి తప్పుపట్టడం విడ్డూరంగా ఉందన్నారు. 2019 మేనిఫెస్టోలో చెప్పిన మద్య నిషేధం, ప్రతి ఏటా డీఎస్సీ, జాబ్ క్యాలెండర్ వంటి అనేక హామీలు అమలు చేయకుండా అయిదేళ్లు గడిపేశారని, 2024 లో 11 సీట్లకు పరిమితం చేస్తూ ఇచ్చిన ఫలితంతో జగన్ మైండ్ బ్లాంక్ అయ్యి ప్రజల తీర్పు సైతం అపహాస్యం చేసేలా దిగజారి మాట్లాడుతున్నారని అన్నారు. బ్లాంక్ అయిన మైండ్ ను సెట్ చేసుకుని జనం మధ్యలోకి వచ్చేలా చేయాలని దేవుడిని కోరుకుంటున్నానని చెప్పారు. బాధ్యత గల రాజకీయ పార్టీగా ప్రజాతీర్పును విశ్లేషించుకుని పొరపాట్లు సరిదిద్దుకోవాలని సలహా ఇచ్చారు. తల్లి, చెల్లి పట్ల వ్యవహరిస్తున్న తీరుతోనే జగన్ జపించే నైతిక విలువల విలువెంతో ప్రజలకు తెలిసిందన్నారు. దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి కూడా కుమారుడి వైఖరిని విడిపోయారని, అధికారంలోకి వచ్చాక తండ్రి సమకాలికుడైన చంద్రబాబును జగన్ అవమానించిన తీరును సామాన్య ప్రజానీకం మరచి పోలేదని తెలియజేశారు. చంద్రబాబు సీఎంగా ఉండడం ఆంధ్రుల అదృష్టమని ఢిల్లీలో రాజశేఖర్ రెడ్డి షాపింగ్ కు వెళ్లినప్పుడు చెప్పారని, దేశంలో చంద్రబాబుకున్న గౌరవ, ప్రతిష్టలకు ఇదో ఉదాహరణని వివరించారు. అధికారంలో ఉండగా స్టీల్ ప్లాంట్ సమస్యపై పిల్లి మొగ్గలు వేసి.. ప్రైవేటీకరణ ప్రతిపాదనకు పరోక్షంగా సహకరించారని ఆరోపించారు.

**అభివృద్ధి చేస్తున్నందుకా వెన్నుపోటు దినం?**

కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి ఊపందుకుందని గంటా చెప్పారు. వైసీపీ హయంలో ఏపీ గుంతలకు కేరాఫ్ అడ్రస్ గా ఉండేదని, కూటమి హయంలో 50 వేల గుంతలు పూడ్చామని, వేల కిలోమీటర్ల పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, మున్సిపల్ రోడ్లు వేశామని తెలిపారు. "వైసీపీ స్మశానంగా మార్చిన అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చి దిద్దుతున్నందుకా? ఆంధ్రుల జీవనాడి పోలవరాన్ని పట్టాలెక్కించినందుకా? రైల్వే జోన్ సాధించి పనులు ప్రారంభించినందుకా? మెట్రో రైల్ కు రూ.17,232 కోట్లతో డీపీఆర్ తయారు చేసి ముందుకు వెళ్తున్నందుకా? విశాఖ స్టీల్ ప్లాంట్ కు రూ.14,400 కోట్ల ప్యాకేజీ తీసుకువచ్చినందుకా? దేనికి వెన్నుపోటు దినం పిలుపిచ్చారని" ఆయన వైసీపీ నాయకులను నిలదీశారు.సమావేశంలో కార్పొరేటర్లు పి.వి.నరసింహం, లొడగల అప్పారావు, రాష్ట్ర కార్యదర్శి గంగా నూకరాజు, మొల్లి లక్ష్మణరావు, జనసేన నాయకుడు శాఖారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రోగరహిత జీవితం... యోగాతో సాధ్యం- రోజువారీ జీవితంలో యోగా భాగం కావాలి

## - యోగాసనాల సాధనతో శరీరానికి కొత్త శక్తి
## - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

భారతీయ వారసత్వ సంపద అయిన యోగాసనాల సాధనను నేడు ప్రపంచమంతా అనుసరిస్తోందని.. ఇది మన దేశానికి గర్వకారణమని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.యోగాంధ్ర-2025 మాసోత్సవాల్లో భాగంగా 15వ రోజు బుధవారం బీఆర్‌టీఎస్ యోగా స్ట్రీట్‌లో ఆయుష్‌శాఖ, జిల్లా అధికార యంత్రాంగ, విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో మాజీ సైనికోద్యోగులు, పెన్షనర్లతో కలిసి కలెక్టర్ లక్ష్మీశ యోగాసనాలు వేశారు. అనంతరం కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రతిఒక్కరి జీవితంలో యోగా సాధన భాగం కావాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత ఆధునిక జీవనశైలిలో ఒత్తిడితో పాటు వివిధ అనారోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని.. ఇలాంటి వాటి నుంచి రక్షణ పొందేందుకు ఆరోగ్యకర జీవితాన్ని సొంతం చేసుకునేందుకు యోగాసనాల అభ్యసన ముఖ్యమన్నారు. భారతదేశ వారసత్వ, సాంస్కృతిక సంపద అయిన యోగాను నేడు ప్రపంచంలోని అనేక దేశాలు అనుసరిస్తున్నాయన్నారు. జూన్ 21 నాటికి ఎన్టీఆర్ జిల్లాలో దాదాపు 10 లక్షల మందికి యోగాసనాలు నేర్పించేందుకు జిల్లా యంత్రాంగం వేలాదిమంది శిక్షకులను ఏర్పాటు చేసిందన్నారు. గ్రామస్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు ప్రతిరోజూ ప్రత్యేక యోగా కార్యక్రమాలు జరుగుతున్నా యన్నారు. యోగా



సాధనను జీవితాంతం ఆచరించేలా ప్రజలను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. రోజువారి జీవితంలో ఎదురయ్యే ఒత్తిడిని యోగా సాధన ద్వారా అధిగమించవచ్చునని.. ఇది పరిశోధనల్లో రుజువైందని పేర్కొన్నారు. యోగా సాధనతో శరీరంలో నూతన శక్తి వస్తుందన్నారు. రోజువారి జీవితంలో చేసే ప్రతి పనిని మరింత ఉత్తేజంగా చేసేందుకు యోగా సాధన ఒక మంచి అవకాశమన్నారు. జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ప్రతి గ్రామం, మండలం, పట్టణం, నగరాల్లో వైభవంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం ఇప్పటికే వేదికలు సిద్ధం చేసినట్లు వివరించారు.డ్రగ్స్ వద్దు బ్రో... కార్యక్రమంలో జిల్లా ఈగల్ టీమ్ ఆధ్వర్యంలో డ్రగ్స్ వద్దు బ్రో పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. తెలిసీతెలియని వయసులో కొందరు యువతీయువకులు మాదకద్రవ్యాలకు బానిసలుగా మారుతున్నారని.. వారిని అలాంటి దురలవాట్ల నుంచి దూరం చేసేందుకు, డ్రగ్స్ రహిత రాష్ట్రం సాకారానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన "ఈగల్ టీం (టోల్‌ఫ్రీ నంబరు 1972)కు ప్రజలందరూ సహకరించాలని కలెక్టర్ లక్ష్మీశ పిలుపునిచ్చారు. మత్తుపదార్థాలు అనేవి కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తాయని.. డ్రగ్స్‌ను సమాజం నుంచి దూరం చేసేందుకు ప్రతిఒక్కరూ చేయిచేయి కలపాల్సిన అవసరముందన్నారు. డ్రగ్స్ అలవాటు అనేది భయంకరమైన వ్యాధిగా తల్లిదండ్రులు గుర్తించాలన్నారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలను తెలియజేసేందుకు పాఠశాల స్థాయి నుంచి విశ్వవిద్యాలయం వరకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని వివరించారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా మాదకద్రవ్యాల వినియోగం, విక్రయాల అంశంలో ప్రభుత్వానికి సమాచారం అందించాలని, డ్రగ్ రహిత సమాజం సాకారానికి కలిసిరావాలని కలెక్టర్ లక్ష్మీశ విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, జిల్లా సైనిక సంక్షేమ అధికారి, సర్జన్ లెఫ్టినెంట్ కమాండర్ (రిటైర్డు) కళ్యాణవీణ.కె, మాజీ సైనికుడు జగన్ మోహన్, మాజీ సైనిక సంక్షేమ సంఘాలకు చెందిన సుబేదార్ కె.కె. నరసింహారావు(రిటైర్డ్), నాయబ్ సుబేదార్ మోటూరి శంకర రావు(రిటైర్డ్), ఇతర మాజీ సైనికులు, వారి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈగెల్ ఇన్‌స్పెక్టర్ టి.ధనుంజనాయుడు, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, కాలుష్య నియంత్రణ ఈఈ పి.శ్రీనివాస్, ఆయుష్ అధికారులు డా. వి.రాణి, డా. రామత్లేహి, డా. రత్న ప్రియదర్శిని, యోగా ట్రైనర్లు సత్యనారాయణ, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# 88వ వార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలను చేసిన నగర మేయర్ .

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి

పారిశ్రామిక ప్రాంతమైన గాజువాకను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం ఆయన గాజువాక నియోజవర్గం పరిధిలోని జూన్ 6 లో 88 వ వార్డులో గల యాదవ జగ్గరాజుపేట, దువ్వాడ సెక్టర్ 1, ఇంద్రనగర్, మంగళ పాలెంలో పరదేశమ్మ కాలనీ, జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎమ్ కాలనీ ప్రాంతాలలో సుమారు రూ.144.51 లక్షల వ్యయంతో 88 వ వార్డు కార్పొరేటర్ మొల్లి ముత్యాలు తో కలిసిపలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం విశాఖ నగరాన్ని అభివృద్ధి పరిచేందుకు చర్యలు చేపట్టిందని, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు మరియు శాసనసభ్యులు సారథ్యంలో మన పారిశ్రామిక ప్రాంతమైన గాజువాకను ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. ముందుగా నగర మేయర్



గాజువాక పరిధిలోని యాదవ జగ్గరాజుపేట లో రూ.19.95 లక్షల వ్యయంతో సిసి డ్రైన్లు, కల్వర్టుల నిర్మాణానికి, దువ్వాడ సెక్టర్ 1 లో రూ.40.62 లక్షల వ్యయం తో ఖాళీ స్థలానికి ప్రహరీ గోడ నిర్మాణానికి, ఇంద్రా నగర్ రూ.43.98 లక్షల వ్యయంతో ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపనలను చేశారు. అనంతరం మంగళ పాలెం లో గల పరదేశమ్మ కాలనీలో రూ.19.98 లక్షల నిర్మించిన కమ్యూనిటీ హాల్ కు, జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎమ్ కాలనీలో రూ.19.98 లక్షల వ్యయంతో కమ్యూనిటీ హాల్ లను స్థానిక కార్పొరేటర్ తో కలిసి ప్రారంభోత్సవాలను చేశారు.అనంతరం జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎమ్ కాలనీలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కాలనీ నివాసితులు , స్థానిక కార్పొరేటర్ మొల్లి ముత్యాలు మాట్లాడుతూ ఈ కాలనీలో ప్రధానంగా తాగునీటి సమస్య ఉందని ,రోజు విడిచి రోజు తాగునీరు సరఫరా జరుగుచున్నదని, వీధిలైట్లు సరిగా లేనందున పాములు సంచరిస్తూ చాలా ఇబ్బందులకు గురవుతున్నామని, బస్సు సౌకర్యం కూడా సరిగాలేదని, సుమారు తొమ్మిది వేల గృహాలు ఉన్న ఈ ప్రాంత ప్రజలకు అన్ని మౌలిక వసతులతో కూడిన స్మశాన వాటికను ఏర్పాటు చేయాలని మేయర్ కు విజ్ఞప్తి చేశారు. ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతులతో పాటు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడంలో కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ముందే ఉంటుందని, జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎమ్ కాలనీ ప్రజలకు అవసరమగు మౌలిక సదుపాయాలను తాగునీటిని, వీధి దీపాలను, స్మశాన వాటిక ఏర్పాటుకు అధికారులతో కలిసి చర్చించి వెంటనే కార్యాచరణ చేపడతామని మేయర్ నివాసితులకు తెలిపారు. ఈ కార్యక్రమంలోజోనల్ కమిషనర్ బి ఆర్ ఎస్ శేషాద్రి, కార్యనిర్వాహక ఇంజనీర్ ఎం. ఆర్.ఎస్. అప్పారావు , ఉప కార్యనిర్బాక ఇంజనీర్లు ,సహాయక కార్యనిర్వాహక ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు .

# జగ్గంపేటలో నిరసన దినోత్సవం

ప్రజా భూమి జగ్గంపేట



మాజీ ముఖ్యమంత్రి , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి పిలుపుమేరకు వెన్నుపోటు దినంగా వైసిపి రాష్ట్ర వ్యాప్తంగా పిలుపు ఇవ్వడం జరిగిందని, దీనిలో భాగంగా జగ్గంపేట నియోజకవర్గంలో నిరసన కార్యక్రమం శాంతియుతంగా నిర్వహించడం జరిగిందని జగ్గంపేట నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ తోట నరసింహం అన్నారు. బుధవారం జగ్గంపేట శివారు కోనేటి వీధి వద్ద నుంచి తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా చెవిలో పువ్వులు పెట్టుకొని బయలుదేరారు. నాలుగు మండలాల నుంచి భారీ స్థాయిలో వైసిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ముఖ్య ఉద్దేశ్యం ఎన్నికల ముందు చాలా ఆబద్ధపు హామీలు ఇవ్వడం జరిగిందని, ప్రజలు వాటిని నమ్మి ఓట్లు వేయడం జరిగిందన్నారు. అనేక రకాల ఆబద్ధపు కూడిన హామీలు ఇవ్వడం జరిగిందని, వారికి దమ్ము, ధైర్యం ఉంటే అమలు చేయాలన్నారు. సూపర్ 6 లో ఫించన్ విధానం ఒకటే అమలు చేయడం జరిగిందన్నారు. మహిళలకు ఉచిత బస్సు పథకం ఏమైంది.? అని ప్రశ్నించారు. నిరుద్యోగ భృతి నెలకు రూ. 3వేలు ఇస్తామన్నారని చెప్పారన్నారు. మహిళలు 18 సంవత్సరాలు దాటిని వారికి నెలకు 1500 ఇస్తామన్న హామీ ఏమైందన్నారు. రైతాంగానికి పెట్టుబడికి 200వేలు ఇస్తామని ఏమైందన్నారు. మీరు ఏ రకంగా వెన్నుపోటు పొడిచి టిడిపిలోకి వెళ్లారో జగ్గంపేట నియోజకవర్గ ప్రజలు అందరికీ తెలుసు అన్నారు. అప్పుడు తాను ఎంపీగా ఉన్నామన్నారు. జగ్గంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జగన్ కి వెన్నుపోటు పొడిచారని గుర్తు చేశారు. ఒక పార్టీ గుర్తు పై గెలిచి వేరే పార్టీలోకి వెళ్లడం వెన్నుపోటు కాదా అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగం జనరల్ సెక్రటరీ తోట శ్రీ రాంజీ,జగ్గంపేట మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల గణేష్ రాజా. టౌన్ అధ్యక్షులు కాపరపు ప్రసాద్. తోట బాబ్జి,జగ్గంపేట నియోజకవర్గ వాణిజ్య విభాగ%శీ% అధ్యక్షులు కరుటూరి వీర్రాజు.కాకినాడ జిల్లా బూత్ కమిటీ అధ్యక్షుడు రఘురాం గండేపల్లి వైసిపి మండల అధ్యక్షులు మద్దిపట్ల రామకృష్ణ చౌదరి . గండేపల్లి మండల అధ్యక్షులు చలగల దొరబాబు.గోకవరం మండల పార్టీ అధ్యక్షులు పాటి రాంబాబు. రామకుర్తి మూర్తి. గోకవరం ఎంపీపీ శ్రీవల్లి వీరబాబు , నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు గుల్ల ఏడుకొండలు,కిర్లంపూడి పార్టీ అధ్యక్షులు పెనుగాటి రాజేష్,రామకుర్తి జగాలు. సప్ప రఘు. వరుపులు సూరిబాబు కరుటూరి శ్రీనివాస్. తోట అయ్యన్న. గుర్రం మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పీడ విరగడై సంవత్సరం అయిన సందర్భంగా జగ్గంపేట నియోజకవర్గంలో సంబరాలు

## తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా ముగ్గుల పోటీలు, సంక్రాతి సంబరాలు

ప్రజా భూమి జగ్గంపేట



నరకాసుడు లాంటి జగన్ పరిపాలన అంతమై ఏడాది,ప్రజా పరిపాలన ప్రారంభయ్యి సంవత్సరం అయినందుకు జగ్గంపేట నియోజకవర్గం వ్యాప్తంగా సంక్రాంతి సంబరాలు.. జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం రామచంద్రపురం గ్రామం లో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అదేశాల మేరకు జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో లో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్బంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. ముందు గా జనసైనికులు వీరామహిళలు కనకదుర్గ దుర్గమ్మ ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆడపడుచులకు, వీరమహిళలకు ముగ్గుల పోటీ లు నిర్వహించారు.ఈ సందర్బంగా యోగా ని నిర్వహించారు.ఈ సందర్బంగా జగ్గంపేట జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ మరియు రామచంద్రపురం గ్రామ సర్పంచ్ తుమ్మలపల్లి సాయి గుణశేఖర్ జన సైనికులకు వీర మహిళలకు స్వీట్స్ తినిపించి వేడుకలు జరుపుకున్నారు. తుమ్మల పల్లి రమేష్ ఆధ్వ ర్యంలో కిర్లంపూడి తామ రాడ గ్రామంలో ముగ్గుల పోటీ లలో మహిళలు పాల్గొన్నారు.. అనంతరం జనసైనికులు వీర మహిళలు కార్యకర్తలు హెూలీ నిర్వహించి తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గ జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పాఠశాలలవంట ఏజెన్సీలకు శిక్షణ

ప్రజా భూమిముద్దనూరు



మండల పరిధిలోని జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలల వంట ఏజెన్సీలకు ఎం ఆర్ సి కార్యాలయంలో బుధవారం ఎంఈఓ నాగేశ్వర్ నాయక్ ఆధ్వర్యం లో ఒక రోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వర నాయక్ మాట్లాడుతూ ఈనెల 12 వ తేదీన పాఠశాలలు పునః ప్రారంభం కానున్న నేపథ్యంలో వంట ఏజెన్సీ వారు మొదటి రోజు నుంచే మెనూ ప్రకారము విద్యార్థులకు మంచి రుచికరమైన, సుచికరమైన పోషకాలతో ఉన్న ఆహారాన్ని అందించాలని తెలిపారు, అలాగే వంట ఏజెన్సీ వారు వంట వండేటప్పుడు వంటశాల ప్రాంగణాన్ని శుభ్రంగా ఉంచుకోవాలని అలాగే కాయగూరలు తరిగేటప్పుడు చేతులు శుభ్రంగా కడుక్కొని, కాయగూరలను శుభ్రంగా కడగాలని, వంట వండేటప్పుడు యూనిఫామ్ ధరించాలని తెలిపారు. అనంతరము వంట ఏజెన్సీ వారికి రోజువారి మెనూ ప్రకారము వంటల పోటీలు నిర్వహించి, బాగా రుచికరంగా వంట వండిన వారిని గుర్తించి బహుమ తులు ప్రధానం చేయడం జరిగినది, ఈ పోటీలలో మొదటి బహుమతిగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాజుల గురువాయుపల్లె వంట ఏజెన్సీ విజయ కుమారి గారిని ప్రథమ బహుమతిగా, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉప్పులూరు వంట ఏజెన్సీ రమీజా గారిని ద్వితీయ బహుమతిగా, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల స్టేషన్ వార్డ్ వంట ఏజెన్సీ షకీనా కి తృతీయ బహుమతిని ప్రధానం చేయడం జరిగినది, ఈ కార్యక్రమంలో స్ట్రాంగ్ టీచర్ సోమేశ్వర్ రెడ్డి ఆర్ పి శారదా దేవి రవిశంకర్ , రాజబాబు సి ఆర్ పి లు, ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సవాళ్లను ఎదుర్కొంటూ పార్టీని ముందుకు తీసుకు వెళతా టిడిపి మండల అధ్యక్షుడు హరిబాబు

ప్రజా భూమి, కామవరపుకోట



మండలంలో సమస్యలు ఎదుర్కొంటూ, విమర్శలు స్వీకరిస్తూ టిడిపి పార్టీని మండలంలో బలోపేతంగా చేస్తానని నూతనంగా ఎన్నికైన ఏలూరు హరిబాబు అన్నారు. మండలంలో 15 పంచాయతీల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరి సహకారం, సమన్వయంతో ముందుకు వెళతానని మండల తెలుగుదేశం పార్టీ కొత్త అధ్యక్షుడిగా ఎంపికైన ఏలూరి హరిరామకృష్ణ ( హరిబాబు) తెలిపారు. మండల పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన హరిబాబును బుధవారం స్థానిక కోనేరు గార్డెన్స్‌లో మండల వ్యాప్తంగా పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కలిసి అభినందించారు. హరిబాబు నాయకత్వంలో పార్టీ మండలంలో తిరుగులేని శక్తిగా ఆవిర్భవిస్తుందన్న ఆశాభావాన్ని వారు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుధవారంతో కూటమి ప్రభుత్వం ఏర్పడి యేడాది అయిన సందర్భంగా సెలబ్రేషన్స్ జరపడంతో పాటు ఉపాధి కూలీల సమక్షంలో కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ కోనేరు వెంకట సుబ్బారావు, ఘంటా సుధీర్ బాబు, నెక్కలపు సూర్యనారాయణ, నూతి రాటాలు, కోనేరు వెంకట్రామయ్య, బొబ్బిలి డాన్ దివాకర్, పండు జగదీష్, మల్లెల్లి కాంతారావు, గోధుమ మధు మండల వ్యాప్తంగా ఉన్న పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# చింతలపూడి లో భారీగా నిర్వహించిన వెన్నుపోటు దినం కార్యక్రమం

## మార్కెట్ యార్డ్ నుండి తహిసీల్దార్ కార్యాలయం వరకు కొనసాగిన వెన్నుపోటు దినం ర్యాలీ

ప్రజా భూమి, కామవరపుకోట



కూటమి వచ్చి ఏడాది పూర్తయినా కూడా ఒక్క హామీని ఇవ్వకపోవటం వెన్నుపోటు కాదా చింతలపూడి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి కన్వీనర్ కంభం విజయ రాజు అన్నారు.జగన్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏడాదిలో అమలు చేస్తే కూటమి ప్రభుత్వం హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసింది ఇది వెన్నుపోటు నీకు పదిహేను నీకు పదిహేను,నీకు పద్దెనిమిది నీకు పద్దెనిమిది అని మోసం చేయటం వెన్నుపోటు రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం,వారికీ ఇస్తానన్న ఇరవై వేలు ఇవ్వకపోవటం వెన్నుపోటువాలంటీర్లకు పదివేలు ఇస్తానని వారిని తీసేయటం వెన్నుపోటు ఇంటింటికి రేషన్ ఇచ్చే వాహనాలను తీసేసి ప్రజలను ఎండలోనూ వానలోను నిలబెట్టటం వెన్నుపోటు కాదానిరుద్యోగ భృతి ఇస్తాను అనడం వెన్నుపోటు అంటూ హెచ్చరించారు.ఎండను సైతం లెక్కచేయకుండా పెద్ద ఎత్తున వెన్నుపోటు కార్యక్రమం లో కామవరపుకోట, జంగారెడ్డిగూడెం, లింగపాలెం వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గిరిజనుల సాగులో ఉన్న భూములకు పట్టాలు ఇవ్వాలి .ఆంధ్రప్రదేశ్ ఆదివాసి గిరిజన సంఘం

ప్రజాభూమి,బుట్టాయగూడెం



గిరిజనుల సాగులో ఉన్న పోడు భూములు,ఎల్ టి ఆర్ భూములకు పట్టాలు ఇవ్వాలని , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శీనుకుమార్ ను సస్పెండ్ చేయాలని, వివాదాల్లో ఉన్న భూములు ఆర్ అండ్ ఆర్ లో కొనుగోలు ఆపాలని ఆంధ్రప్రదేశ్ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో కోట రామచంద్రపురం ఐటిడిఏ వద్ద ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు తెల్లం రామకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ ధర్నా నుద్దేశించి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.రవి మాట్లాడుతూ తరతరాలుగా అడవుల ఆధారంగా జీవిస్తున్న గిరిజనులకు పోడు భూములకు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. దీనికోసం షెడ్యూలు ప్రకటించాలని కోరారు. వివాదాల్లో ఉన్న భూముల్ని ఆర్ అండ్ ఆర్ లో కొనుగోలు చేస్తున్నారని, వాటిని తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు. కె. ఆర్. పురం ఐటిడిఎ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనుకుమార్ గిరిజనేతరులకి తొత్తుగా వ్యవహరిస్తూ , వారికి అనుకూలంగా జడ్జిమెంట్ లను ఏకపక్షంగా ఇస్తున్నారని, దీని మీద గతంలో ఆయనపై ఎంక్వైరీ చేశారని, అయినప్పటికీ యధావిధిగా విధుల్లో కొనసాగుతున్నారని ఆరోపించారు. ఎస్ డి సి ని వెంటనే విధుల నుంచి సస్పెండ్ చేయాలని కోరారు. ఈ సమస్యలపై సత్వరమే పరిష్కారం చేసే విధంగా చర్యలు చేపట్టకపోతే ఐటిడిఎ వద్ద పెద్ద ఎత్తున మరోసారి ఆందోళన చేపడతామని అన్నారు . ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు పోలోజు నాగేశ్వరరావు, తెల్లం దుర్గారావు, కారం భాస్కరరావు, చంద్రు బుల్లెమ్మ, నాగమణి. వెంకట్ లక్ష్మి, పాల్గొన్నారు

# ముగిసిన గిరిజన సంఘం జీపు జాత

ప్రజా భూమి,బుట్టాయగూడెం



ఏజెన్సీ డీఎస్సీ సాధన కోసం ఆంధ్రప్రదేశ్ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన జీపు జాత ముగిసింది. గత నెల 31వ తేదీన చేపట్టిన ఈ జీపు జాత బుధవారం కోట రామచంద్రపురం ఐటిడిఎ వద్ద ముగించారు. ఈ సందర్భంగా జరిగిన ముగింపుసభలో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు తెల్లం రామకృష్ణ, గిరిజన డీఎస్సీ సాధన జీపు జాత నాయకులు ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సురేంద్ర మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీ నుంచి ఏజెన్సీ టీచర్ పోస్టులు మినహించాలని. షెడ్యూలు ఏరియాలోని 100% ఉద్యోగాలు ఆదివాసులకే కల్పించాలన్నారు. ఏజెన్సీ ప్రాంత ఉద్యోగ నియమక చట్టం చేయాలని, ఏజెన్సీలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని, మెగా టిఎస్పి నుంచి ఏజెన్సీ పోస్టులు మినహించాలని డిమాండ్ చేశారు. గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అశోక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి గిరిజనులకి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజనసంఘం నాయకులు పోలోజు నాగేశ్వరరావు. కారం భాస్కరరావు. చంద్రు బుల్లమ్మ. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎ .రవి. నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

# వేలేరుపాడులో తెలుగుదేశం విజయోత్సవ వేడుకలు

ప్రజాభూమి, వేలేరుపాడు



తెలుగుదేశం పార్టీ విజయం సాధించి ఏడాది పూర్తయిన సందర్భంగా స్థానిక టిడిపి కార్యాలయంలో ఘనంగా విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో దుష్ట పాలనకు చెరమగీతం పాడి ఏడాది పూర్తి చేసుకుని అభివృద్ధి పథంలో నడుస్తున్న కూటమి ప్రభుత్వం, ప్రజలకు ఎంతో సంతృప్తినిచ్చిందని పార్టీ మండల అధ్యక్షుడు అమరవరపు అశోక్ పేర్కొన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల ముందు ఇచ్చిన పలు హామీలను అమలు చేస్తున్న సంగతి అందరికీ తెలిసిందేనని ఇదే నెలలో తల్లికి వందనం పథకం అమలు కాబోతుందని పేర్కొన్నారు. ఇప్పటికే ఇసుక ఉచితం చేయడంతో అనేకమందికి ఉపాధి అవకాశాలు లభించాయని, ఎంతోమంది నిరుపేదలు గృహ నిర్మాణాలు, మరమ్మత్తులు సంతోషంగా చేసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి పాల్గొన్న నాయకులకు కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కట్టం రాంబాబు, ఉపాధ్యక్షులు కురుమళ్ళ సుధాకర్, మాజీ జెడ్పిటిసి శాఖమూరి సంజీవులు, తెలుగు యువత మండల అధ్యక్షుడు కోటిపల్లి ముత్యాలరావు, నాయకులు పసుపులేటి లక్ష్మయ్య, కరుటూరి రాధాకృష్ణ, కుకునూరు రాంబాబు, బీరం అంజి, డాక్టర్ సలీం, కారం పండు తదితరులంతా ఉన్నారు.

# సంవత్సర కాలంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం : సూపర్ సిక్స్ లేదు సెవెన్ లేదు

## ప్రతి ఒక్కరిని వెన్నుపోటు పొడిచారు మాజీ ఎమ్మెల్యే బాలరాజు

ప్రజాభూమి, జీలుగుమిల్లి



ఏపీ మాజీ సీఎం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పోలవరం మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు ఆధ్వర్యంలో నియోజకవర్గ అన్ని మండలనాయకులతో కొయ్యలగూడెం మండలంలో వెన్ను పోటు దినం కార్య క్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో తెల్లం బాలరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు సంవత్సరం వచ్చిన కూటమి వ్యవహారం కాలవ దాటేదాకా వాడ మల్లయ్య కాలవ దాటిన తర్వాత బోడు మల్లయ్య గా ఉందని ఎద్దేవా చేశారు. వ్యవస్థల న్నీ నిర్వీర్యం, ప్రతి ఒక్కరిని వెన్నుపోటు పొడిచారు. అసాధ్యం కానీ హామీలను సూపర్ సిక్స్ అంటూ ప్రజలను నమ్మించి మోసం చేశారని, అన్న దాతలను కన్నీరు పెట్టుకునే దుస్థితికి తీసుకువ చ్చారని , ఇంటింటికి డోర్ డెలివరీ అందించే రేషన్ వాహనాలును నిలిపివేశి కుటుంబంలో ఉండే అవ్వతాతలు రేషన్ షాప్ వద్దకు వచ్చి అవస్థలు పడుతు న్నరు అని, వాలంటీర్లుకు పదివేలు జీతం ఇస్తాను అని హామీ ఇచ్చి వారి వైపు కనీసం కన్నెత్తి కూడా చూడడం లేదు అంటూ విమర్శలు చేసారు. చంద్రబాబు నాయుడు వచ్చిన సవత్సరా పాలనలో చేసింది అంట్టు ఏమిటి అంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రులు కార్యకర్తలు సోషల్ మీడియా ఆర్టిస్ట్ లు పై కేసులు పెట్టి వేదింస్తున్నారు. ఇకనైనా ఈ తప్పుడు సాంప్రదాయానికి స్వస్తి పలికి ప్రజలకు మేలు చెయ్యాలి అని కోరారు. లేకపోతే ప్రజలే మీకు త్వరలో బుద్ధి చెప్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జీలుగుమిల్లి మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ చందా ప్రసాద్ గారు, జడ్పిటిసి మల్లం వసంత్ గారు, బీసీ సెల్ అధ్యక్షులు చిట్టి బొమ్మ శ్రీను , విద్యార్థి విభాగం అధ్యక్షులు మొహమాటం రాజు, సాయి, భాస్కర్, వినయ్, లక్ష్మణ్, కిట్టు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో విద్యుత్ కోతలతో అల్లాడిపోతున్న ప్రజలు :ఉక్కిరి బిక్కిరి అవుతున్న చిన్నారులు

## పగలు రాత్రి తేడా లేకుండా విద్యుత్ కోతలు కూటమి ప్రభుత్వ నాయకుల్లారా విద్యుత్ కోతలు నివారించండి

ప్రజా భూమి ప్రతినిధి, జీలుగుమిల్లి



ఏజెన్సీ ప్రాంతంలో విద్యుత్ కోతలు రోజురోజుకు తీవ్రమవుతున్నాయి. సమయం సందర్భం లేకుండా వేళా పాల లేకుండా నిరంతరం విద్యుత్ కోతలతో సతమవుతున్నారు. ప్రజానీకం. చిన్నపిల్లలు ఉక్కిరి బిక్కిరి అవుతున్న నేపథ్యంలో ఆకాశంలో మబ్బులు పట్టి మరింత తీవ్ర ఉష్ణోగ్రత, ఊక్క పూత నమోదవుతుంది. ఎప్పుడు లేని విధంగా ఏజెన్సీలో ఎండ వేడి అల్లుకుంటుంది. రాత్రి సమయాలలో కూడా విద్యుత్ కోతలు ఉండడంతో ఓ పక్కన దోమలు, మరో పక్కన ఉక్కబాతుతో ప్రజానీకం తీవ్ర అస్వస్థకు గులవుతున్నారు. పక్కలో బట్టలు తడిసిపోతున్నాయి .గుడ్డ మబ్బులు వేయడం వల్ల చిన్న పెద్ద తేడా లేకుండా అలసట నెలకొంటుంది. విద్యుత్ అధికారులు ఫోన్ ఎత్తరు. సబ్ స్టేషన్ లో ఫోన్లు నిద్రవతలో ఉంటాయి. ఈ నెంబర్ ఈ నెంబర్ తే నువ్వు పనిచేయట్లేదు అని మెసేజ్లు వస్తాయి. విద్యుత్ కొత్త ఎక్కడ జరుగుతుంది ఎవరికీ తెలియని పరిస్థితి. క్రింది స్థాయి నుండి పై స్థాయి వరకు ఒకటే సమాధానం మాకు తెలీదు. స్థానికులు ఆయా సబ్ స్టేషన్ వద్దకు వెళ్లి అధికారులను నిలదీసిన ఏమి చేయలేని పరిస్థితి నెలకొంది. విద్యుత్ బిల్లు చూస్తే తార స్థాయికి పెరిగాయి. విద్యుత్ కోతలు అంతకు మించి పెరిగాయి. మునుముందు ఏం జరుగు తుందోనని విద్యుత్ వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. డబ్బులు పోయిన విద్యుత్ లేక దిగాలపడవలసిన పరిస్థితి నెలకొంది. గతంలో ఎప్పుడూ లేనివిధంగా విద్యుత్ కోతలతో అటు రైతాంగం, ఇటు సామాన్య ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కుటమీ ప్రభుత్వంతో ప్రజలకు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్నపాటి నాయకులు సర్ది చెప్పలేక తల మొలకలవు తున్నారు. ఇంతటి పరిస్థితి ఎందుకు వచ్చిందో చెప్పే పరిస్థితి లేకుండా పోయింది. ఒక పక్కన కొద్ది పెట్టి వర్షాలకి ఎలా ఉంటే రానున్న రోజుల్లో ఎలా ఉంటుందని భయంతోనే వ్యక్తం చేస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో మంచినీటి సౌకర్యం లేక తీవ్ర అసౌకర్యాలకు లోన్ అవుతున్నారు. ప్రస్తుతం రోడ్డుమీద రైతులు విద్యుత్తు లైన్ మీద తిరగబడుతున్నారు. రానున్న రోజులలో స్టేషన్లు వద్దకు వెళ్లి తిరగబడే రోజులు రాకుండా ముందుగానే విద్యుత్ కోతలు నియంత్రిం చాలని ఏజెన్సీ ప్రాంతపు ప్రజలు కోరుతున్నారు. విద్యుత్ కోతలను నివారించి ప్రజలను రక్షించాలని కోరుతున్నారు.

# మేడపాటి షర్మిల రెడ్డి, తలారి వెంకట్రావు ల ఆధ్వర్యంలో కొవ్వూరులో వెన్నుపోటు దినం.

ప్రజా భూమి ప్రతినిధి కొవ్వూరు



నియోజకవర్గం కేంద్రమైన కొవ్వూరులో ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు చంద్రబాబు చేసిన మోసాలు, అరాచకాలు, అన్యాయాలపై. వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జూన్ 4న వెన్నుపోటు దినం కార్యక్రమం వైయస్సార్సీపి నిరసన ర్యాలీలో మాజీ ఎమ్మెల్యే కొవ్వూరు నియోజవర్గ కోఆర్డినేటర్ తలారి వెంకట్రావు తో కలిసిమాజీ ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్పర్సన్,మాజీ రుడా చైర్పర్సన్ మేడపాటి షర్మిళ రెడ్డి వేలాదిమంది కార్యకర్తలతో కలిసి కొవ్వూరు రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ఆర్డిఓ కి వినతిపత్రం అందజేశారు.అనంతరం షర్మిళ రెడ్డి మాట్లాడుతూ సంవత్సరం కిందట ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ లోకేష్ ,సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తానని అబద్ధపు హామీలు ఇచ్చి ఆంధ్ర రాష్ట్ర ప్రజలను వెన్నుపోటు పొడిచి మోసం చేశారు చంద్రబాబు నాయుడు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల్లో స్త్రీలకు ఉచిత బస్సు అని అమ్మ ఒడి కింద ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి 15000 చెప్పిన ఇస్తానని ప్రతి మహిళలకు నెలకు 18000 చెప్పిన ఇస్తానని సంవత్సరానికి మూడు సిలిండర్ల కింద ఉచిత గ్యాస్ అని చెప్పి ఆంధ్ర రాష్ట్ర ప్రజలను మోసం చేశారు అంతేకాకుండా రాష్ట్రంలో రెడ్ బుక్ అరాచక పాలన నడుస్తుంది దీనికి నిదర్శనంగా వైయస్సార్సీపి అధినేత జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు జూన్ 4న వెన్నుపోటు దినోత్సవం గా ఆంధ్ర రాష్ట్ర మొత్తంలో వైఎస్ఆర్సిపి శ్రేణులతో నిరసన కార్యక్రమాలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ యువసేన వర్కింగ్ ప్రెసిడెంట్ 32 వ వార్డు ప్రెసిడెంట్ బూడిద శరత్ కుమార్ వైయస్సార్సీపీఎస్సీ నాయకులు కాటం సంజయ్ కాంత్ (షాన్ )ఎం శేఖర్ రావు , మొతికి జగదీష్ గుర్రాన రమణ తదితరులు పాల్గొన్నారు

# మాజీ మంత్రి.రాష్ట్ర నాయకుడు బాలినేని తో మాజీ ఏఎంసీ చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి భేటీ.

## కూటమి ప్రభుత్వానికి అన్ని విధాలుగా సహకరించుకుందా!

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం ప్రకాశం జిల్లా టైగర్,మాజీ మంత్రి,జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు బాలినేని శ్రీనివాసరెడ్డి ని హైదరాబాదులోని తన నివాసంలో బుదువారం న మార్కాపురం మాజీ ఏఎంసి చైర్మన్,రీడింగ్ రూమ్ ప్రధాన కార్యదర్శి,తెలుగుదేశం పార్టీ కీలక నాయకుడు గుంటక సుబ్బారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి దృశ్యాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా బాలినేని శ్రీనివాసరెడ్డి,గుంటక సుబ్బారెడ్డి ఈ మధ్య కాలం లో జిల్లాలో జరుగుతున్న రాజకీయ అంశాల పైన,భవిష్యత్తులో జిల్లాలో చేపట్టబోయే కార్యక్రమాల పైన ఆసక్తికర చర్చ జరిగినట్టు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరకాలంలో అనేక చారిత్రాత్మక నిర్ణయాలను తీసుకొని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుందని తెలిపారు.. కూటమి ప్రభుత్వానికి,పార్టీ అభివృద్ధికి అన్ని విధాలుగా అండదండలుగా ఉంటూ సహాయ సహకారాలు అందించాలని గుంటక సుబ్బారెడ్డి ని బాలినేని శ్రీనివాసరెడ్డి కోరినట్టు ప్రాథమిక సమాచారం.ఈ కీలక భేటీలో మాజీ డి ఆర్ యు సి సి మెంబర్ ఎమ్.ఎన్ రెడ్డి,జడ నాగేంద్ర,ప్రొడ్యూసర్ ఆర్ వి క్రియేషన్స్అధినేతరామిరెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# జెకెసి ట్రస్ట్ వారు చింతూరు ప్రభుత్వ ఆసుపత్రికి బెడ్ షీట్లు విరాళం

ప్రజాభూమి,వి.ఆర్.పురం.





జమాల్ ఖాన్ ఛారిటబుల్ ట్రస్ట్ వారు బుధవారం చింతూరులోని ప్రభుత్వ ఆసుపత్రికి 100 బెడ్ షీట్ల విరాళంగా అందించారు. ఆసుపత్రిలో సంరక్షణ పొందుతున్న రోగుల సురక్ష కోసం బెడ్ షీట్లను ఇచ్చారు. ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాలకు చెయ్యడానికి మరియు మొత్తం రోగులను మెరుగు పరచడానికి ట్రస్ట్ చేస్తున్న ప్రయత్నాలలో భాగంగా ఈ సమాజానికి సేవ చేయడానికి అవసరమైన వారికి అవసరమైన వస్తువులను అందించడంతో సహా వివిధ దాతృత్వ కార్యకలాపాలు చేస్తున్నామని జెకెసి ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్ తెలిపారు. “ఈ విరాళం ద్వారా హాస్పిటల్ కి సేవ చేసే అవకాశం లభించినందుకు మేము కృతజ్ఞులం” అని జమాల్ ఖాన్ అన్నారు. “ప్రతి ఒక్కరూ వారి ఆసుపత్రిలో ఉన్నప్పుడు శుభ్రమైన మరియు సౌకర్యవంతమైన పరుపుతో సహా ప్రాథమిక అవసరాలను పొందటానికి అర్హులని చెప్పారు. జమాల్ ఖాన్ ఛారిటబుల్ ట్రస్ట్ వారి దాతృత్వానికి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కోటిరెడ్డి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ విరాళం అనేక మంది రోగులకు ప్రయోజనం చేకూరుస్తుందని మరియు నాణ్యమైన ఆరోగ్య సేవలను అందించడానికి ఆసుపత్రి చేస్తున్న ప్రయత్నాలకు దోహదపడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టి డి పి నాయకులు ఎం డి జహంగీర్, సల్మాన్ రాజ్, జావేద్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆక్రమణలు తొలగింపు ప్రక్రియ ఆగదు!

## (జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ )

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలోని ఏజెన్సీ గిరిజన మండలాల్లో ప్రధాన రహదారులకు ఇరువైపులా ఆక్రమణలు తొలగింపు ప్రక్రియ ఆగలేదని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ స్పష్టం చేశారు. రంపచోడవరంలో ప్రధాన రహదారి, కాంప్లెక్సు రహదారిలో ఆక్రమణలు తొలగింపు కార్యక్రమం నిలిపివేసినట్టు వదంతులు వ్యాపించిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ వివరణ ఇచ్చారు. ప్రజలు, వ్యాపారులు ఆక్రమణలు స్వచ్ఛందంగా తొలిగించుకుంటామని చెప్పడంతో కొంత సడలింపు మాత్రమే ఇవ్వడం జరిగిందన్నారు. ప్రధాన రహదారులకు ఇరువైపులా ఆక్రమణలకు ఇచ్చిన మార్కింగ్ ప్రకారం తొలగించిన తర్వాత, మరలా కొలతలు వేసి, ఆక్రమణలు ఇంకా ఉన్నట్టు తెలితే, వాటిని తొలగించడానికి అధికారులు చర్యలు చేపడతారని కలెక్టర్ తెలిపారు. అలాగే ఆక్రమణ స్థలాల్లో ఉన్న ప్రభుత్వ కట్టడాలను నిబంధనలు ప్రకారం తొలగించడానికి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఉన్నత న్యాయస్థానం ఆదేశాలు మేరకు 8 వారాల్లో ప్రభుత్వ భూముల్లో ఆక్రమణలు తొలగించాల్సి ఉందన్నారు. ఏఎస్ఆర్ జిల్లా పరిధిలోని అన్ని గిరిజన మండలాల్లో ఆక్రమణలు తొలగింపు కార్యక్రమం దశలవారీగా కొనసాగుతుందన్నారు. ఆక్రమణలు తొలగింపు ప్రాంతాల్లో నిర్వాసితులైన గిరిజనులకు మాత్రమే ప్రత్యామ్నాయ సహాయం చేయాలని ఐటీడీఏ పీవో కు కలెక్టర్ దినేష్ కుమార్ సూచించారు. రంపచోడవరం మెయిన్ రోడ్డు లో నిరుపయోగంగా ఉన్న ఐటీడీఏ పార్క్ చిరు వ్యాపారులు ఉపాధికి ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే శీతంశెట్టి వెంకటేశ్వరరావు కలెక్టర్ క్యాంపు ఆఫీసులో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ను కలిసి ఆక్రమణలు తొలగింపు వ్యవహారంతో పాటు పలు సమస్యలపై మాట్లాడారు.

# కూటమి పాలనకి 365 రోజులు గడిచాయి

- ప్రజలు ప్రశాంతం జీవనం సాగిస్తున్నారు
- ప్రత్తిపాడు శాసన సభ్యులు వరుపుల సత్య ప్రభ రాజా




ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

కూటమిప్రభుత్వం ఏర్పడి 365 రోజులు గడిచాయ్ ప్రజలంతా ప్రశాంత జీవనం సాగిస్తున్నారని ప్రత్తిపాడు శాసన సభ్యులు వరుపుల సత్య ప్రభ రాజా అన్నారు. ఈ నేపథ్యం లో ఏలేశ్వరం నగర పంచాయతీ యువ నాయకుడు బోద్దిరెడ్డి గోపీ ఆధ్వర్యం లో ఎమ్మెల్యే సత్య ప్రభ టీ డి పి నాయకులు కార్యకర్తలు కూటమి శ్రేణులు లతో కలసి బుధవారం ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రత్తిపాడు శాసన సభ్యులు వరుపుల సత్య ప్రభ రాజా హాజరు కాగా మరో ముఖ్య అతిధి గా ఏలేశ్వరం మండల ప్రజా పరిషత్ అధ్యకులు గొల్లపల్లి నరసింహ మూర్తి (బుజ్జీ) కూడా హాజరైయ్యారు. టీ డి పి పార్టీ శ్రేణులు కూటమి నాయకులు కార్యకర్తల తో కలసి ఆమె ఏలేశ్వరం జూనియర్ కాలేజ్ క్రీడ ప్రాంగణం లో కిద్రకారులు యువత సమక్షంలో కేక్ ను కట్ చేసి పార్టి, కూటమి శ్రేణులతో సంబరాలు జరుపుకున్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అభివృధి సంక్షేమం దిశగా పరిపాలన కొనసాగిస్తుందనీ సత్య ప్రభ వ్యాఖ్యణించారు. గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందని రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి రాష్టానికి రాజధాని లేకుండా మూడు రాజధానులుగా డ్రామాలు ఆడి ముడుముక్కలు చేయడానికి వేసిన పథకానికి ప్రజలు ఎన్నికలల్లో బాగా బుద్ది చెప్పిన ఇంకా ఛిగ్గు లేకుండా ప్రజల ను మళ్ళీ మభ్యపెట్టాలని ప్రయత్నం చేస్తున్నారని విమర్శ లు గుప్పించారు . ఈ కార్యక్రమం లో యాళ్ల జగదీష్ సిరిబోలు సత్తిబాబు, రుచి రమేష్ అనంతారపు రాజు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రాక్షస పాలన కి స్వస్తి పలికి ప్రజాస్వామ్య పరిపాలనకు స్వాగతం పలికి నేటికీ ఏడాది

## ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ప్రజలకు కూటమి శ్రేణులకు శుభాకాంక్షలు

ప్రజా భూమి శంఖవరం



ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా మండల కేంద్రమైన శంఖవరం లో స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులు సమక్షంలో ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేసి, ప్రజలకు , ఎన్ డి ఏ కూటమి శ్రేణులకు బుధవారం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు రాక్షస పాలనకు స్వస్తి పలికి, ప్రజాస్వామ్య పాలనకు ఆహ్వానం పలికి నేటితో ఏడాది పూర్తి అవుతున్న శుభ సందర్భంగా కూటమి పార్టీ శ్రేణులకు ప్రజలందరికీ శుభాకాంక్షలని తెలిపారు. ఐదేళ్ల వైఎస్ఆర్సిపి చీకటి పాలనకు ముగింపు పలికి నేటితో ఏడాది పూర్తి అయ్యింది అని ప్రజలు సంతోషంగా పండుగ చేసుకుంటుంటే వెన్నుపోటు దినం అంటూ వైస్సార్సీపీ నిరసన కార్యక్రమం చేయడం అత్యంత హాస్యాస్పదం అని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకుడు పర్వత సురేష్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్డీఏ కూటమి శ్రేణులు కార్యకర్తలు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వాసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతాలు...

## శ్రీ పరంజ్యోతి భగవతి భగవాన్ ఆశీస్సులతో వర్ధినీడి విజయలక్ష్మి సొంత నిధులతో శ్రీమంతాల కార్యక్రమం...




ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వైద్య ఆరోగ్య శాఖ జిల్లా అధికారి డాక్టర్ స్వప్న విచ్చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ స్వప్న మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు సాధారణ డెలివరీ కే ప్రభుత్వాసుపత్రిలో ప్రాధాన్యతీస్తుందని అన్నారు బుధవారం ఏలేశ్వరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కాకినాడకు చెందిన వర్ధినీడి విజయలక్ష్మి సొంత నిధులతో శ్రీమంతుల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మీడియాతో మాట్లాడుతూ శ్రీ పరంజ్యోతి భగవతీ భగవాన్ ఆశీస్సులతో సుమారు ఏడు సంవత్సరాల నుంచి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత శ్రీమంతాల కార్యక్రమం గర్భిణీ స్త్రీలకు నిర్వహించడం జరుగుతుందని, సుమారు వంద మందికి పైగా సామూహిక సీమంతాలను చేయడం జరిగిందని, ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలను ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. అలాగే గర్భిణీ స్త్రీలు ఒకటవ నెల నుంచి తొమ్మిదో నెల వరకు పౌష్టిక ఆహారం తీసుకుని ఆరోగ్యవంతమైన బిడ్డలకు జన్మనివ్వలని సూచించారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వ ఆసుపత్రిలోనే పురుడు పోసుకోవాలని ఆమె గర్భిణీ స్త్రీలకు చెప్పారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపర్వైజర్ డాక్టర్ డి.శైలజ,వి.ఎన్. ఎస్.వాణి,కే వరలక్ష్మి, స్టాఫ్ నర్స్ పరిమళ,గర్భిణీ స్త్రీలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# కత్తిపూడిలో నెల్లిపూడి జంక్షన్ నుంచి ట్రాఫిక్ సమస్యలు

## శంఖవరం రౌతులపూడి మండలాలకు చెందిన మైనింగ్ లారీలు వల్ల ప్రజలకు ప్రమాదం పొంచి ఉంది... నెల్లిపూడి రోడ్ ప్రమాదాలకునిలయంగా మారుతోంది.

ప్రజా భూమి శంఖవరం

శంఖవరం, రౌతులపూడి మండలాల పరిధిలోనుంచిమైనింగ్ టిప్పర్లు రాకపోకలుతో నిత్యం రద్దీ తో కనీసం కాలినడకను వెళ్ళే బాటసారులకు కూడా ఇబ్బంది. ఈ రహదారి ప్రజలకు వాహన చోదకులకు ఇబ్బందికరంగా తరారైంది. ఇదే జంక్షన్ లో అనేక ప్రమాదాలు వాటిని ప్రజలు మృత్యువాత పడుచున్నారు. అటు హైవే దాటుకుని కాకినాడ వైపు,తుని వైపు వెళ్ళే దారి. పలు ప్రాంతాలకుకూడలి ఈ జంక్షన్ ముఖ్య భూమిక పోషిస్తుంది. శంఖవరం రౌతులపూడి మండలాలలో ఉన్న నల్ల కంకర లేట్ రైట్ మైనింగ్ లకు సంబంధించిన టిప్పర్లు,లారీలు రాత్రింబవళ్ళు దూసుకు పోతుంటే జనం భయ బ్రాంతు లకు గరి అవుతున్నారు. దీనికీ తోడు హైవే వాళ్ళుఅసంపూర్తిగా వదిలేసిన మేన్ హెూల్. చిన్న పాటి వర్షానికికూడా నీరు నిలువతో ఇక్కట్లుకి గురి అవుతున్నారు. శంఖవరం మండల జనసేన నాయకులు కరణం సుబ్రమణ్యం, గాబు సుభాష్ తలపంటి బుజ్జి,పోసిన శ్రీను మీడియా తో మాట్లాడుతూ.. మైనింగ్ టిప్పర్లురాకపోకలకుప్రత్యామ్నాయం ఏర్పాటు చేయాలి. ఈ ప్రాంతంలో ట్రాఫిక్ నియంత్రణ చేసి ప్రమాదాలు భారీ నుండి ప్రజలను కాపాడేందుకు పోలీస్, సంభందిత అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గ కూటమి నాయకులు పోలీస్ శాఖ అధికారులు చొరవ తీసుకుని ట్రాఫిక్ సమస్య పరిష్కరించి, జనాలును ప్రాణ భయం నుండి కాపాడాలి.




# ప్రజలు ఎన్నికల్లో చిత్తుగా ఓడించిన జగన్ కి ఇంకా సిగ్గులేదు

## ఊసరవెల్లి స్వభావంతో ప్రజల ముందుకు వస్తున్న జగన్. ఎన్ డి ఏ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా పండగ చేసుకున్న కూటమి శ్రేణులు

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ




ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం కాకినాడ లో రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కార్యాలయం లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ ఎన్ డి ఏ కూటమి పాలనలో ప్రజలంతా సుఖ జీవనం గడుపుతున్నారని అంతేగాకుండా అభివృద్ధి సంక్షేమం తో కూడిన అనేక పథకాలను నూతనంగా రూపొందించి కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని ప్రజలందరూ ఈ విషయాన్ని అంగీకరిస్తున్నారని కూటమి నాయకులు చేశారు. వారు మాట్లాడుతూ జగన్ చిత్తుగా ఓడిపోయిన తన స్వభావం మార్చు కోలేదని తీవ్రంగా విమర్శించారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే సత్య ప్రభ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు నిరంకుశ పాలనకు స్వస్తి పలికి, ప్రజాస్వామ్య పాలనకు ఆహ్వానం పలికిన రోజు అయిన జూన్ – 4 ఒక పర్వ దినం అని అన్నారు. ప్రజలు అందరూ సంతోషంగా ఉన్న ఈ తరుణంలో వెన్నుపోటు దినం అంటూ వైస్సార్సీపీ పార్టీ రోడ్డెక్కడం హాస్యాస్పదం అన్నారు. విజనరీ లీడర్ ప్రజాస్వామ్య పరిరక్షకుడు అయిన నారా చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్రం అభివృద్ధి వైపు దూసుకుపోతుంది అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ మరియు జిల్లా ఎన్ డి ఏ కూటమి నాయకులు పాల్గొన్నారు

# ముగిసిన స్వర్గీయ వరుపుల రాజా స్మారక మెగా క్రికెట్ టోర్నమెంట్

## విజేతలకు బహుమతులను అందజేసిన ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం




ఏలేశ్వరంలో జూనియర్ కాలేజీ గ్రౌండ్ నందు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన స్వర్గీయ వరుపుల రాజా స్మారక మెగా క్రికెట్ టోర్నమెంట్, గ్రౌండ్ టీమ్ లను తెలుగుదేశం పార్టీ యువసేన నాయకుడు బొదిరెడ్డి గోపాలకృష్ణ (గోపి) ఆధ్వర్యంలో చేపట్టారు. రాష్ట్రస్థాయి లో చేపట్టిన ఈ క్రికెట్ టోర్నమెంట్ కు 40 టీములు పాల్గొనగా 22 రోజులపాటు పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలలో ప్రథమ స్థానంలో ఏలేశ్వరం కి చెందిన బ్యాడ్ బాయ్స్ టీమ్ ఘన విజయం సాధించగా రన్నర్ గా జగ్గంపేటకు చెందిన వారియర్స్ టీమ్ నిలిచింది. గెలుపొందిన టీములకు ప్రథమ బహుమతి 50 వేలు నగదు షీల్డ్ ను యువనేత బొదిరెడ్డి గోపి సమకూర్చగా స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, చేతుల మీదుగాఅందజేసారు, రన్నర్ టీమ్ కి 30 వేల నగదు షీల్డ్ ను ముగడ శ్రీనివాస్ సమకూర్చగా ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి చేతులు మీదుగా విజేతలకు అందజేసారు. శిడగం బాలు,కిలారీ రాంబాబు, గొంతిరెడ్డి రవి మేన్ ఆఫ్ ది మ్యాచ్, సిరీస్ లకు సమకూర్చగా,ఎస్ ఐ రామలింగేశ్వరరావు, స్థానిక నేతల చేతుల మీదుగా బహుమతులు అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ తన భర్త వరుపుల రాజా స్మారక క్రికెట్ టోర్నమెంట్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న క్రికెట్ క్రీడాకారులను పిలిచి ప్రతిష్టాత్మకంగా నిర్వహించి అభిమానించిన పార్టీ శ్రేణులను వరుపుల రాజా అభిమానులను ఆమె ముందుగా కృతజ్ఞతలు తెలిపి అనంతరం ఈ టోర్నమెంట్ లో విజయం సాధించిన ప్రథమ ద్వితీయ టీమ్ లను అభినందించారు. యువత క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలని ఆమె సూచించారు. యువ నాయకుడు గోపాలకృష్ణ ( గోపి ) మాట్లాడుతూ స్వర్గీయ వరుపులు రాజా స్మారక మెగా క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొన్న ప్రతి టీమ్ కి అభినందనలు తెలిపారు. సుమారు 20 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా పాల్గొన్న క్రికెట్ టీమ్లకు అన్ని వసతులు కల్పించిన కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. ప్రథమ స్థానంలో నిలిచిన ఏలేశ్వరం బ్యాడ్ బాయ్స్ టీమ్ ని రన్నర్ గా నిలిచిన జగ్గంపేటకు చెందిన వారియర్స్ టీమ్ ని అభినందించారు. స్థానిక ఎమ్మెల్యే సత్య ప్రభ సూచనలతో రానున్న రోజుల్లో ఏలేశ్వరంలో జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఉన్న ఆట స్థలాన్ని అన్ని వసతులు కల్పించే తీర్చిదిద్దుతామని యువ నాయకుడు బదిరెడ్డి గోపాలకృష్ణ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యాళ్ల జగదీష్, ముగడ శ్రీనివాస్, కర్రోతు గాంధీ, శంఖాన్ని బాబ్జి, రుచి రమేష్, అనంతారపు రాజు, ఇన్చార్జి ప్రిన్సిపల్ కారోతు బాబ్జి, సిడగం ఫణి, ప్రభాకర్, గ్రౌండ్ టీం సభ్యులు పలువురు క్రీడాభిమానులు పాల్గొన్నారు. ఈ క్రికెట్ టోర్నమెంట్లో గెలుపొందిన విద్యార్థులకు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు.

# ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వెన్నుపోటు పొడిచిన కూటమి ప్రభుత్వం.

## ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబు ఆరోపణ...

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



ఎన్నికలలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా సంవత్సరం కాలం నుండి ప్రజలను వెన్నుపోటు పొడిచిందని ఆరోపిస్తూ ప్రత్తిపాడు నియోజవర్గ వైసిపి ఇంచార్జి ముద్రగడ గిరిబాబు ఆధ్వర్యంలో వెన్నుపోటు దినంగా భావించి భారీ ర్యాలీని ఆ పార్టీ శ్రేణులతో బుధవారం నిర్వహించి ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ముద్రగడ గిరి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం పూర్తి సందర్భంగా ప్రజలకు ఎన్నికలలో ఇచ్చిన హామీలకు అమలు చేయకపోవడంతో కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించడానికి వైసిపి ప్రభుత్వం సిద్ధమైందని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయంలేదంటూ వెన్నుపోటు దినంగా నిరసన తెలిపేందుకు ముద్రగడ స్వగ్రామం నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు భారీ ర్యాలీ నిర్వహించిన వైసిపి నాయకులు కార్యకర్తలు సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడంలో వెనకబడిన కూటమి ప్రభుత్వానికి ప్రజలు త్వరలో బుద్ధి చెబుతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గానికి చెందిన రౌతులపూడి శంఖవరం ఏలేశ్వరం ప్రత్తిపాడు మండలాల నుండి వైసీపీ పార్టీ శ్రేణులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# వైయస్సార్ పార్టీ జిల్లా అధికారి ప్రతినిధి సుంకర రాంబాబు ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం బైక్ ర్యాలీ...



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కాకినాడ జిల్లా అధికార ప్రతినిధి సుంకర రాంబాబు వెన్నుపోటు దినం కార్యక్రమానికి కార్యకర్తలతో కలిసి సుమారు వంద బైకులతో ర్యాలీగా ప్రత్తిపాడు బుధవారం నువ్వు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా సుంకర రాంబాబు మాట్లాడుతూ వైసిపి అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు,ప్రతిపాడు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబు ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం కార్యక్రమానికి కార్యకర్తలతో కలిసి బైక్ ర్యాలీగా బయలుదేరడం జరిగిందన్నారు. ,కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడుస్తున్న ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ కార్యక్రమాలతో పాటు అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం వినాయక కాంప్లెక్స్ వద్ద ఉన్న దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి వైసిపి నేతలు సుంకర రాంబాబు,సామంతుల సూర్యకుమార్, కోరాడ ప్రసాద్ లు పూలమాలలు వేసి ర్యాలీగా బయలుదేరారు. ఈ కార్యక్రమంలో వంగలపూడి రమణ,అనంత రమేష్,పైల విజయ్కుమార్ నడిమింటి కృష్ణ,అంకంరెడ్డి రాజా,నక్కిన శ్రీను,శిడగం సత్తిబాబు,మామిడి లక్ష్మణ్ తదితర వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# మామిడి ధరలు పతనం పై ప్రభుత్వం చర్యలు తీసుకుని రైతులను ఆదుకోవాలి

ప్రజాభూమి జగ్గంపేట




మామిడికాయల ధరల పతనం పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, దళారుల దోపిడీ అరికట్టాలని, డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జగ్గంపేట శివారు రంగవల్లి నగర్ లో నిరసన ధర్నా నిర్వహించారు. ఈ నిరసన ధర్నాకు ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు నాయకత్వం వహించి, మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మునుపెన్నడూ లేని విధంగా మామిడి రైతులు ఎంతో వేయ ప్రయాసలతో పండించిన మామిడి పంటపై ధరలు పతనమవ్వడంతో మామిడి రైతులు నష్టపోయి అప్పులు పాలవుతున్నారన్నారు. దళారులు, మామిడి జ్యూస్ కంపెనీలు సిండికేట్ గా ఏర్పడి రైతుల కష్టాన్ని దోచుకుంటున్నారని విమర్శించారు. బంగినపల్లి మామిడిపండు టన్ను 40 వేల నుండి 5వేలకు పడిపోయింది అన్నారు. అలాగే కల్టర్ కాయ జ్యూస్ కంపెనీకి వేస్తే 4000 టన్నుకి ఇస్తున్నారని, దానివల్ల రైతులకు కనీసం పెట్టుబడి రాక నష్టపోతున్నారన్నారు. తక్షణమే ప్రభుత్వం మామిడి పంటలపై గిట్టుబాటు రేటును నిర్ణయించి, దళారి, జ్యూస్ కంపెనీల దోపిడీని అరికట్టి, మామిడి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో మామిడి రైతులను సమీకరించి ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ సి ఎస్ నాయకులు దేశెట్టి సురేష్ , సోమరాజు, సతీష్, మారేజ్, రాంబాబు, జగ్గారావు, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# పట్టణాభివృద్ధికి అన్ని విధాలా కృషి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు వీరయ్య, బాలాజీ, శ్రీనివాసరావులు పేర్కొన్నారు. బుధవారం వార్డు పర్యటనలో భాగంగా మున్సిపల్ పరిధిలోని నింకంపల్లి వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా రహదారులు, మురికి కాలువలు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, నీటి సమస్యల గురించి ప్రజలతో అడిగి తెలుసుకున్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ, సమస్యలను త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. వార్డుతో పాటు నింకంపల్లి శివారు ప్రాంతంలో నూతనంగా వీధి దీపాలను ఏర్పాటు చేయడంతో పాటు రహదారులు, మురికి కాలువలను నిర్మించనున్నట్లు తెలిపారు. ప్రజలు చెత్తాచెదారాన్ని మురికి కాలువలోకి వేయకుండా మున్సిపల్ కార్మికులకు అందజేయాలన్నారు. మురికి కాలువల్లో పేరుకుపోయిన పూడికను తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ హిందూపురం పట్టణ అభివృద్ధి కోసం కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేయించారని, త్వరలోనే సంబంధిత అభివృద్ధి పనులను ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మహమ్మద్ ముస్తాక్, టీడీపీ నాయకులు డైమండ్ బాబా, ఫాజిల్, జబీవుల్లా, సీనా, లోకేష్, వెంకటేష్, ఎమ్.హెచ్.ఓ. శోభన్ రెడ్డి, ఇంచార్జ్ ఎమ్.ఈ. దస్తగిరి, ఏ.ఈ. శంకర్, ఏ.సి.పి. చంద్రమ్మ, శానిటరీ ఇన్స్పెక్టర్ లు శంకర్, నిజాముద్దీన్, సచివాలయ సిబ్బంది, బూత్ కన్వీనర్లు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## మనసు, శరీరం ఏకీకృతం చేయడమే యోగా
### -మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్





ప్రజాభూమి, హిందూపురం టౌన్

మనసు, శరీరాన్ని ఏకీకృతం చేయడమే యోగ పరమార్ధమని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, హిందూపురం డి.ఎస్.పి కెవి మహేష్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక అగ్నిమాపక కేంద్రం, ప్రెస్ క్లబ్ సంయుక్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా అగ్నిమాపక కేంద్రం ఆవరణలో యోగాసనాలు నిర్వహించారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగాభ్యాసకులు ఆసనాలు, ప్రాణాయామం చేయించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్, డీఎస్పీ మాట్లాడుతూ, మానవుడి జీవితంలో యోగ నిత్యకృత్యం కావాలన్నారు. మానసిక ప్రశాంతత కోసమే కాకుండా శారీరక ఉల్లాసం కోసం కూడా యోగా ఎంతో దోహదపడుతుందని తెలిపారు. దీర్ఘకాలిక జబ్బులతో బాధపడుతున్న బాధితులు కూడా యోగ అభ్యసనం వల్ల ఉపశమనం పొందవచ్చుని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు యోగాను అభ్యసించడం వల్ల పట్టుదల, ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరగడంతో పాటు జీవితం ఒక క్రమ పద్ధతిలో ఉంటుందని సూచించారు. వన్ టౌన్ సీఐ రాజగోపాల్ నాయుడు, అగ్నిమాపక కేంద్రం అధికారి ప్రభాకర్ మాట్లాడుతూ, ఐక్యరాజ్యసమితి జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవంగా గుర్తించడం జరిగిందన్నారు. ప్రతిరోజు యోగాతో పాటు ధ్యానం అభ్యసనం చేస్తే మనిషి ఎంతో ఉల్లాసంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రతినిధులు రామాంజనేయులు, ప్రశాంత్ తో పాటు పాత్రికేయులు, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ, అగ్నిమాపక కేంద్రం సిబ్బంది, సువర్ణ భారతి కళాశాల ప్రిన్సిపాల్ నీలకంఠారెడ్డి, ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా నిర్వహణకు స్థల పరిశీలన చేసిన జెసి అభిషేక్ కుమార్



ప్రజా భూమి లేపాక్షి

లేపాక్షిలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించేందుకు అనువైన స్థలాలను శ్రీ సత్య సాయి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ బుధవారం పరిశీలించారు. లేపాక్షి ఆలయంలో ధ్వజస్తంభానికి ఇరువైపులా ఉన్న స్థలాన్ని పరిశీలించారు. అనంతరం పశ్చిమ ద్వారం పరిసరాలను పరిశీలించారు. లేపాక్షి నంది విగ్రహ పరిసరాలను పరిశీలించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవానికి లేపాక్షిలో వెయ్యి మందికి పైగా వచ్చే అవకాశం ఉండడంతో ముందస్తుగా స్థల పరిశీలన చేసినట్లు జెసి అభిషేక్ కుమార్ తెలిపారు. జాయింట్ కలెక్టర్ వెంట డిప్యూటీ తహసిల్దార్ కుమారస్వామి రెడ్డి, ఎంపీడీవో నరసింహమూర్తి, ఏ ఎస్ ఐ సర్ఫుద్దీన్, వీఆర్వో రమేష్, ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహశర్మ, పురావస్తు శాఖ సహాయకులు రాము, దేవాదాయ సహాయకులు మల్లికార్జున పాల్గొన్నారు.

## వెన్నుపోటు దినం నిరసన కు తరలిన లేపాక్షి వైకాపా నేతలు

ప్రజాభూమి,లేపాక్షి



లేపాక్షి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బుధవారం హిందూపురంలో నిర్వహించిన వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమానికి తరలి వెళ్లారు. మండల ఉపాధ్యక్షులు అంజన రెడ్డి, కన్వీనర్ నిసార్ అహ్మద్ ల ఆధ్వర్యంలో ఉదయం దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేశారు. ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను మరచిందన్నారు. రాష్ట్ర ప్రజలను సంక్షేమ పథకాల పేరుతో మభ్యపెట్టి విజయం సాధించిన తర్వాత మరచిపోయిందని పేర్కొన్నారు. అందుకు నిరసనగా హిందూపురంలో నిర్వహించిన వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమానికి లేపాక్షి నాయకులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవం విజయవంతం చేద్దాం
### -ఏర్పాట్లను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ నెల 21వ తేదీన నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని సమైక్యంగా విజయవంతం చేద్దామని జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ కోరారు. బుధవారం ఇందుకు సంబంధించి మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులుతో కలిసి మహాత్మా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో యోగా దినోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. వివిధ శాఖ అధికారులు, యోగా నిర్వాహకులతో చర్చించి పలు సూచనలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, యోగా దినోత్సవాన్ని ఈ నెల 21వ తేదీన స్థానిక ఎంజీఎం ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. వేలాది మందితో పెద్ద ఎత్తున ప్రజలతో కలిసి యోగా నిర్వహించి విజయవంతం చేయాలని కోరారు. అనంతరం కార్యాలయంలో వివిధ సంఘాలతో జెసి ప్రత్యేకంగా సమావేశమై యోగా దినోత్సవాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై ప్రత్యేకంగా చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుతుందని, ఆ దిశగా హిందూపురంలో సైతం పూర్తిస్థాయిలో విజయవంతం చేయడానికి అందరూ సహకరించాలని జెసి కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఎన్జీవో అసోసియేషన్, ఫ్లవర్ అసోసియేషన్, సుంకం అసోసియేషన్, ఐసిడిఎస్ సిబ్బంది, శ్రీ బాలాజీ డిగ్రీ కళాశాల సిబ్బంది, యోగా సెంటర్ శిక్షకులు, పెన్షనర్ అసోసియేషన్, మునిసిపల్ అధికారులు పాల్గొన్నారు.

# పెండింగ్ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలి

### -రాయలసీమ అభివృద్ధికి ప్రత్యేక మండలి ఏర్పాటు చేయాలి -జలసాధన సమితి నేతలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్




రాయలసీమ పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని, రాయలసీమ ప్రాజెక్టులకు శ్రీశైలం నుండి కృష్ణానది నీటిని, తరలించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జ దశరథరామిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జలసాధన సమితి ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి మాట్లాడుతూ, హంద్రీనీవా, గాలేరు, నగరి, తెలుగంగ రాయలసీమ ప్రాజెక్టులు ప్రారంభించి 37 సంవత్సరాలు గడిచినా నేటికీ రిజర్వాయర్లు కాలువ పనులు పూర్తి చేసి ఒక్క ఎకరా కూడా ఆయకట్టుకు నీరు ఇవ్వలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయడానికి 40 వేల కోట్ల రూపాయలు బడ్జెట్ అవసరం ఉండగా వీటిని పూర్తి చేయకుండా, గోదావరి బనకచర్ల ప్రాజెక్టు ద్వారా రాయలసీమను సస్యశ్యామలం చేస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పటం అనాలోచితమైన చర్యగా పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం వందల టీఎంసీలు కృష్ణానది నీళ్లు సముద్రంలో కలిసిపోతున్నాయని, ఈ సంవత్సరం సముద్రంలోకి పోయిన నీటితో 90 లక్షల ఎకరాలకు సాగునీరు పారించవచ్చునని, అయితే హంద్రీనీవా, గాలేరు, నగరి ప్రాజెక్టుల ద్వారా తగిన నీటిని తీసుకోలేని పరిస్థితులు ప్రస్తుతం ఉన్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టును పూర్తి చేయడానికి 40 వేల కోట్ల రూపాయలు అవసరం ఉన్నదని, ఇలాంటి పరిస్థితులు 80,000 కోట్ల రూపాయలు ఖర్చు చేసి గోదావరి జలాలను బనకచర్లకు తరలించి ప్రతి ఎకరాకు నీళ్లు ఇస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పటంలో అర్థం లేదన్నారు. గోదావరి, పెన్నా అనుసంధానం పథకం లో గోదావరి కృష్ణా డెల్టా ప్రాంతాలలో 25- 26 లక్షలకు ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని చంద్రబాబు స్వయంగా చెప్పిన అంశాన్ని వారు గుర్తు చేశారు. గోదావరి, బనకచర్ల ప్రాజెక్టు కోస్తా ప్రయోజనాల కాపాడడం కోసమే తప్ప రాయలసీమ ప్రయోజనాల కోసం కాదన్నారు. గోదావరి, బనకచర్ల ప్రాజెక్టు పథకం వల్ల బ్రిజేష్ ట్రిబ్యునల్ లో, కృష్ణా జలాలలో కోత విధించే ప్రమాదం పొంచి ఉందని, గోదావరి జలాలు బనకచర్లకు ద్వారా రాయలసీమకు తరలిస్తే కృష్ణాజలాలు తమకే కావాలని తెలంగాణ వాదనకు బలం చేకూరి కృష్ణా జలాలను నికర జలాలు కూడా దక్కకుండా పోయే ప్రమాదం ఉంటుందన్నారు. గోదావరి, బనకచర్ల ప్రాజెక్టు పథకం రూపొందించిన సంస్థలు కాంట్రాక్టర్ల కోసం రూపొందించిన పథకం తప్ప ప్రజా ప్రయోజనాలను అది నెరవేర్చ లేదని, ఆ సంస్థలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని పక్కదారి పట్టిస్తున్నాయని, ఇప్పటికైనా ముఖ్యమంత్రి చంద్రబాబు గోదావరి, బనకచర్ల ప్రాజెక్టును విరమించాలని, పోలవరం- అమరావతి పేర ఒక ప్రాంతంలోనే అభివృద్ధి కేంద్రీకరించడం ద్వారా రాయలసీమకు తీవ్రమైన అన్యాయం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. అభివృద్ధి అంటే అమరావతి- పోలవరమే కాదని, తరతరాలుగా కరువుకు గురవుతున్న రాయలసీమను అభివృద్ధికి పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేసి, కొత్త ఆయకట్టుకు సాగునీరు అందించటమే నిజమైన అభివృద్ధి అని ఆయన అన్నారు. రాయలసీమలో 90 లక్షల ఎకరాల సాగు భూమి ఉండగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి ఎకరాకు, ప్రతి చెరువుకి నీళు ఇస్తామని చెబుతున్నారని, ఏ రకంగా ప్రతి ఎకరాకు నీళు ఇస్తారో ముఖ్యమంత్రి చెప్పాలని డిమాండ్ చేశారు. రాయలసీమ అభివృద్ధికి తన దగ్గర బ్లూ ప్రింట్ ఉన్నదని ముఖ్యమంత్రి చెబుతున్నారని, అది ఏదో ప్రజల ముందు పెట్టాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం రాయలసీమ అభివృద్ధి మండలి ఏర్పాటు చేసి ప్రత్యేక నిధులు విడుదల చేయాలి జలసాధన సమితి నేతలు కోరారు. అదేవిధంగా పెన్నా నది పునరుద్జీవనానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు విడుదల చేసి పెన్నా నదికి జీవించే హక్కు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఓపిడిఆర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, జలసాధన సమితి ప్రధాన కార్యదర్శి గంగిరెడ్డి, జల సాధన సమితి నాయకులు సడ్లపల్లె చిదంబరెడ్డి, రైతు సంఘం నాయకులు సిద్ధారెడ్డి, జమీల్, అమానుల్లా, ఆదినారాయణ, రాజశేఖర్ రెడ్డి, తూముకుంట పారిశ్రామిక వాడ కార్మిక నాయకులు రవి, రమణ, హరి తిప్పేస్వామి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ పథకాల అమలులో ఎన్డీఏ ప్రభుత్వం విఫలం

### అబద్ధాలు చెప్పడం ఎన్డీఏ నేతలకు అలవాటే. సీనియర్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత నారాయణస్వామి

ప్రజాభూమి, లేపాక్షి





రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలన్నీ నీటి మూటలు అయ్యాయని, ఎన్నికల సందర్భంగా అమలు చేస్తానన్న సూపర్ సిక్స్ పథకాలను నేటికీ అమలు చేయలేదని సీనియర్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత నారాయణ స్వామి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయడంలో విఫలమైన సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వెన్నుపోటు దినం పేరుతో బుధవారం రాష్ట్రవ్యాప్త నిరసన దినం చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో మండల కేంద్రమైన లేపాక్షిలో చేతన కన్వెన్షన్ హాల్లో సర్పంచ్ ఆదినారాయణ అధ్యక్షతన వెన్నుపోటు దినం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో మాజీ మండల కన్వీనర్ నారాయణస్వామి మాట్లాడుతూ, గత ఎన్నికల సమయంలో ప్రచారంలో భాగంగా తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రజలను మభ్యపెట్టి పలు హామీలను గుప్పించి ఓట్లు వేయించుకొని అధికారంలోకి రావడం జరిగిందన్నారు. అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినా వారు ఇచ్చిన ఎన్నికల హామీ ఒకటి కూడా అమలు చేయలేదన్నారు. సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా ఉచిత సిలిండర్లను ఇస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారన్నారు. ఆ ఉచిత సిలిండర్ల కు సంబంధించి ఎవరెవరికి డబ్బులు పడ్డాయో అంతు చిక్కడం లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఫ్రీ బస్సు పేరుతో ప్రజలను మోసం చేసి ఓట్లు వేయించుకున్న చంద్రబాబు ఆ ఊసే ఎత్తడం లేదు అన్నారు. గత ప్రభుత్వంలో నిత్యావసర వస్తువులను డోర్ డెలివరీ చేసేవారన్నారు. అయితే ఆ పథకాన్ని రద్దుచేసి నూతనంగా ప్రభుత్వ చౌక ధరల దుకాణాలను ప్రారంభించడం ఏంటని ఎద్దేవా చేశారు. ఏడాది గడిచినా విద్యార్థులకు అమ్మ ఒడి, ఫీఎంబర్స్మెంట్ ఇంతవరకు అమలు చేయలేదన్నారు. 50 సంవత్సరాలు నిండిన బీసీ,ఎస్సీ, ఎస్టీలకు పెన్షన్లు ఇస్తామని చెప్పి మరచి పోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అబద్ధాలు చెప్పడం ఎన్డీఏ నేతలకు అలవాటైపోయిందని ఆయన తెలిపారు. జగన్ ప్రభుత్వ హయాంలో ప్రతి పంచాయతీ గ్రామంలో సచివాలయాలు, విలేజ్ ఆసుపత్రులు, ఆర్ బి కేల నిర్మాణాలు జరిగాయన్నారు. కుల,మత, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డికి దక్కిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపిపి లీలావతి, సర్పంచ్ మంజునాథ్, నాయకులు వేణుగోపాల రెడ్డి, శంకరప్ప, ప్రభాకర్ గౌడ్, పులమతి ప్రభాకర్, తిప్పన్నలతోపాటు అధిక సంఖ్యలో వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వసతి గృహాల్లో సమస్యలను పరిష్కరించాలి-అద్దె భవనాల స్థానంలో పక్కా భవనాలు నిర్మించాలి

### -సన్న బియ్యం పంపిణీ చేయాలి
### -పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షులు బాబావలి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



శ్రీ సత్యసాయి జిల్లాలోని ప్రభుత్వ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షులు బాబావలి కోరారు. ఈ మేరకు బుధవారం తహసిల్దార్ వెంకటేష్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం బాబావలి మాట్లాడుతూ, ప్రభుత్వ సాంఘిక సంక్షేమ హాస్టల్ సమస్యలు పరిష్కరించాలని, హాస్టల్ విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, హాస్టల్ విద్యార్థులకు సన్న బియ్యాన్ని పంపిణీ చేయాలని విజ్ఞప్తి చేశారు. నిత్యావసర ధరలకు అనుగుణంగా హాస్టల్ విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. అదే విధంగా హిందూపురం పట్టణంలో అద్దె భవనాల్లో నడుపుతున్న ఎస్సీ, బీసీ బాలికల హాస్టళ్ల కు సొంత భవనాలను లేకపోవడం వల్ల విద్యార్థినిలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఆయా వసతి గృహాలకు సొంత భవనాలు ఏర్పాటు చేసి విద్యార్థినులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని కోరారు. అలాగే ఖాళీగా ఉన్న హాస్టల్ వార్డెన్ పోస్టులను భర్తీ చేయాలని, వార్డెన్లు స్థానికంగా ఉండే విధంగా చూడాలని విద్యార్థి సంఘంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని, విద్యాశాఖ అధికారులను కోరుతున్నట్టు తెలిపారు. ఈ సమస్యలు పరిష్కారం చేయకపోతే రాబోవు రోజులలో పెద్ద ఎత్తున హాస్టల్ విద్యార్థులతో కలిసి సమస్యల పరిష్కారానికి పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం జిల్లా కమిటీ సభ్యులు నాగేంద్ర, పట్టణ నాయకులు మహేష్, రామ్ చరణ్, హర్షవర్ధన్, గోవర్ధన్, రాజు పాల్గొన్నారు.

# సంస్కృతి, సాంప్రదాయాలు ప్రతిబింబించేలా ఉత్సవాలు నిర్వహించుకుందాం

### -వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులతో జేసీ అభిషేక్ కుమార్


ప్రజాభూమి, హిందూపురం టౌన్



భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు ప్రతిబింబించేలా వచ్చే వినాయక ఉత్సవాలను జరుపుకుందామని వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులకు జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ సూచించారు. రానున్న వినాయక పండుగను పురస్కరించుకుని బుధవారం రెవెన్యూ కార్యాలయంలో వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులతో జిల్లా నాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ, సత్యసాయి జిల్లాలోని హిందూపురం పట్టణంలో వినాయక ఉత్సవాలు ఎంతో వైభవంగా జరుగుతాయన్నారు. అయితే విగ్రహాలు ఏర్పాటు చేయడంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా వినాయక విగ్రహాల ఎత్తును 20 అడుగులకు మించి ఉండకుండా చూసుకోవాలన్నారు. ఎత్తు ఎక్కువగా ఏర్పాటు చేయడం వల్ల నిమజ్జన సమయంలో ఇబ్బందులు ఎదురు కావడంతో ఈ సూచనలను చేస్తున్నామన్నారు. విగ్రహాలను మట్టితోనే తయారు చేయించాలని కోరారు. నిమజ్జన సమయంలో లక్షలాది రూపాయలు వెచ్చించి డీజేలు ఏర్పాటు చేయకుండా భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా కళాకారులను తీసుకొని వచ్చి భక్తి శ్రద్ధలతో నిమజ్జనం చేసి అందరికీ ఆదర్శంగా నిలవాలని సూచించారు. ముఖ్యంగా వినాయక నిమజ్జనం ఒక్క రోజులోనే పూర్తి చేయాలన్నారు. పోటీకి పోయి రెండు రోజులు నిమజ్జనం చేయరాదని ఉత్సవ కమిటీ నిర్వాహకులకు సూచించారు. అందరం కలిసి స్నేహ పూర్వకంగా కలిసి మెలిసి వినాయక ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని కోరారు. అనంతరం అధికారులతో కలిసి జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ వినాయక నిమజ్జన కోనేరును పరిశీలన చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులకు ప్రస్తుతం ఉన్న కోనేరు పక్కన ఉన్న మరో కోనేరును సైతం నిమజ్జనం కోసం సిద్ధం చేయాలని, సాధ్యం అయినంత వరకు మూడు నుంచి నాలుగు క్రేన్ లను ఏర్పాటు చేసి ఒక్క రోజులోనే ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో తహసిల్దార్ వెంకటేష్, మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు, డి.ఎస్.పి. మహేష్, సిఐలు రాజగోపాల్ నాయుడు, అబ్దుల్ కరీం, ఆంజనేయులు, జనార్ధన్, మున్సిపల్ ఆరోగ్య అధికారి శోభన్ రెడ్డి, ఇతర అధికారులతో పాటు వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులు విద్యాసాగర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్లు పెంచాలి -డీఐఈఓ సయ్యద్ మౌలా

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు పెంచే విధంగా అధ్యాపకులు కృషి చేయాలని డీఐఈఓ సయ్యద్ మౌలా సూచించారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాలలో రికార్డులను, విద్యార్థుల హాజరును పరిశీలించారు. అదే విధంగా యోగా దినోత్సవం సందర్భంగా జరుగుతున్న యోగా తరగతులను పరిశీలించి, విద్యార్థినులతో యోగాసనాలు వేయించారు. యోగా యొక్క ప్రాముఖ్యతను వారికి తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, అధ్యాపకులు కళాశాల అభివృద్ధికి కృషి చేయాలని, చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. అలాగే వందశాతం ఉత్తీర్ణత లక్ష్యంగా ప్రణాళికను రూపొందించుకుని ఆ దిశగా అడుగులు వేయాలన్నారు. విద్యార్థినులకు ఉన్నత శిఖరాలకు చేరుకోవడమే లక్ష్యంగా చదువుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనూరాధ, తలుపుల కళాశాల ప్రిన్సిపాల్ చెన్నకేశవప్రసాద్, అధ్యాపకులు శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## సైకో పాలనకు అంతం పలికిన రోజు జూన్ 4

### - ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్న ముఖ్యమంత్రి
### -మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తూగుట్ల మధుసూదన్ రెడ్డి




ప్రజాభూమి, పులివెందుల

సైకో పాలనకు అంతం పలికి, రాష్ట్రానికి జగన్ పీడ విరగడ అయిన రోజు జూన్ 4 అని,జూన్ 4 ను పండుగ వాతావరణంలో టిడిపి శ్రేణులు జరుపు కుంటున్నాయని మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తూగుట్ల మధుసూదన్ రెడ్డి, టిడిపి కౌన్సిలర్ షాహిదా లు అన్నారు. బుధవారం పట్టణంలోని జూనియర్ కాలేజీ నాలుగు రోడ్ల సర్కిల్లో బాణాసం చాల పేలుస్తూ సైకోపాలనుకు అంతం పలికిన రోజు అని, ప్రజలు తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టిన రోజు అని కేక్ కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ఎన్నికలకు ముందు ఏవైతే హామీలు ఇచ్చారో హామీలన్నిటిని కూటమి ప్రభుత్వం నెరవేర్చుకుం టూ వస్తుందన్నారు. చెప్పిన మాట ప్రకారం పెన్షన్లు పెంచారన్నారు. ఆగస్టు 15న ఉచిత బస్సు సౌక ర్యాన్ని అందించడం జరుగుతుందన్నారు. 2029 లో జరిగే ఎన్నికల్లో మళ్ళీ టిడిపి ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందన్నారు. వైకాపా ప్రభుత్వంలో నాసిరకం మద్యం ఏరులై పారిందన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రైవేటు కంపెనీలకు ఇచ్చి మంచి మద్యాన్ని తక్కువ ధరలకే అందించడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో తూగుట్ల సిద్ధారెడ్డి, సిద్దయ్య,టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గరుడ వాహనంపై విహరించిన శ్రీ వేంకటేశ్వర స్వామి





ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక కడప రోడ్డులో వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆలయ సంప్రోక్షణ సహిత కుంభాభిషేకం ఉత్సవాల్లో భాగంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి గ్రామోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించామని ఆలయ ఈఓ విశ్వనాథ రెడ్డి, వేంపల్లె గ్రామ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా వేంపల్లె పట్టణ పురవీధుల్లో గరుడ వాహనంపై శ్రీవారు విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారన్నారు. ఆలయ అర్చకులు అచ్యుత నారాయణాచార్యుల నేతృత్వంలో స్వామి అమ్మవార్లను గజమాలలతో విశేషంగా అలంకారించారు. పట్టణ పురవీధుల్లో భక్తులు కొబ్బరికాయ సమర్పించి హారతులు పట్టారు. ఈ ఉత్సవాలు గ్రామోత్సవంతో ముగిశాయని తెలిపారు. గ్రామోత్సవంలో నిర్వహించిన మహిళల కోలాటం, చెక్కభజన తదితర సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయన్నారు. వేంపల్లె గ్రామ పంచాయతీ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు,వైఎస్సార్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాచినేని వేణుగోపాల్ ఆర్థిక సహకారంతో నిర్వహించిన ఈ ఉత్సవాలు ఘనంగా ముగిశాయని తెలిపారు. సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు, వైఎస్సార్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాచినేని వేణుగోపాల్, ఆలయ మాజీ ఛైర్మన్ ఆరుషేర్ల రంగయ్య, ఆలయ సిబ్బందితో పాటు భక్తులు పాల్గొన్నారన్నారు.

## ఎన్డీయే ఏడాది సుపరిపాలన ముంగిళ్ళల్లో ముగ్గుల రంగవల్లులు

### - జనసేన పార్టీ నాయకులు దాసరి రవిశంకర్



ప్రజాభూమి, వేంపల్లె

ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న నేపథ్యంలో సుపరి పాలన అందిస్తున్న సందర్భంగా పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు డా దాసరి రవిశంకర్ పిలుపు మేరకు బుధవారం వీర మహిళలు వారి ఇళ్ల ముందు ముగ్గులు వేసి అలంకరించుకున్నారు. ఈ సందర్భంగా దాసరి రవిశంకర్ మాట్లాడుతూ తమ పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు సుపరిపాలన మొదలై ఏడాది అనే కార్యక్రమం చేపట్టాలని జనసేన పార్టీ శ్రేణులను ఆదేశించారని చెప్పారు. దీంతో బుధవారం రంగవల్లులతో మన ముంగిళ్ళను అలంకరించి, సాయంత్రం దీపాలు వెలిగించి సంక్రాంతి, దీపావళి కలబోసిన వేడుక చేసుకుందామని అయన అన్నారు. అనంతరం ఆయన కార్యకర్తలకు, అభిమానులకు మిఠాయిలు, పండ్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో వీర మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం సక్రమంగా పంపిణీ చేయాలి-తహసిల్దార్ హరినాథ్ రెడ్డి



ప్రజాభూమి, వేంపల్లె

రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేసే రేషన్ బియ్యాన్ని ఆయా గ్రామాల్లో ఉన్న డీలర్లు సక్రమంగా కార్డుదారులకు పంపిణీ చేయాలని తహసిల్దార్ హరినాథ్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం వేంపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని చింతలమడుగుపల్లె గ్రామంలో ఉన్న రేషన్ షాపును తహశీల్దార్ హరినాథ్ రెడ్డి తన సిబ్బందితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. అలాగే వృద్ధులకు ఇంటి వద్దకే వెళ్లి రేషన్ బియ్యాన్ని పంపిణీ చేశారు. ప్రతి నెల కార్డుదారులకు బియ్యాన్ని తప్పకుండా పంపిణీ చేపట్టాలని కోరారు. వృద్ధులు, వికలాంగులు బియ్యం కోసం రేషన్ షాప్ వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి డీలర్ పూర్తిగా రేషన్ బియ్యాన్ని కార్డుదారులకు పంపిణీ చేయాలన్నారు. బియ్యం కోసం రేషన్ షాపుల వద్ద కార్డుదారులు వేచి ఉండాల్సిన అవసరం కూడా లేదు అన్నారు. పంపిణీ చేస్తారని చెప్పారు. ఉదయం, సాయంత్రం రెండు పూటలా డీలర్లు షాపుల వద్ద బియ్యం కార్డుదారులకు పంపిణీ చేయడం జరుగుతుందని కాబట్టి కూలీలు పనులకు వెళ్లి వచ్చిన తర్వాత కూడా రేషన్ షాపుల వద్దకు వెళ్లి రేషన్ బియ్యాన్ని తీసుకోవచ్చు అన్నారు. తూకాలలో కూడా డీలర్లు మోసం చేయరాదని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లోకేష్, రెవెన్యూ సిబ్బంది, డీలర్ పాల్గొన్నారు.

## జనవాహిని మధ్య జయహో జగన్

### పులివెందులలో జరిగిన వెన్నుపోటు దినం ర్యాలీ సూపర్ సక్సెస్
### పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపిన ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి



ప్రజాభూమి, పులివెందుల

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రపిలుపు మేరకు బుధవారం పులివెందులలో నిర్వహించిన వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమం సూపర్ సక్సెస్ అయిందని పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 2025 జూన్ 4 నాటికి ఏడాది పూర్తవుతుం దన్నారు. ఏడాది కాలంలో ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీలు(సూపర్-6 వంటి) అమలు చేయలేదన్నారు. అందులో భాగంగా బుధవారం పట్టణంలోని పాత ఎమ్మెల్యే కార్యాలయం నుండి ఆర్డిఓ కార్యాలయం వరకు ర్యాలీని నిర్వహించి ఆర్డీవో కు వినతి పత్రం అందించే కార్యక్రమం సూపర్ సక్సెస్ అయిందన్నారు. పులివెందులలో జరిగిన వెన్నుపోటు దిన ర్యాలీ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అను బంధ విభాగాల అన్ని మండలాల అధ్యక్షులు , నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్లు, కుల సంఘ నాయకులు, ప్రజలు విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు ఆయన తెలియజేశారు.

## సంవత్సరం కాలంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలైందే తప్ప ఇంకేం కాలేదు

### ఇచ్చిన ప్రతి హామీని విస్మరించిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం
### ఇచ్చిన హామీలను నెరవేర్చాలి
### వెన్నుపోటు కార్యక్రమంలో ఆర్డీవోకు వినతిపత్రం అందజేసిన ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల

సంవత్సర కాలంలో రెడ్ బుక్ రాజ్యాంగం మాత్రమే అమలైందని ఇంకేమీ అమలు కాలేదని, ఎన్నికలకు ముందు మహిళల ఓట్లు దండుకునేందుకు కురిపిం చిన హామీలను ప్రతి హామీని కూటమి ప్రభుత్వం విస్మరిస్తుందని, ఇచ్చిన ప్రతి ఒక్క హామీని కూటమి ప్రభుత్వం నెరవేర్చాలని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. బుధవారం వెన్నుపోటు దినం కార్యక్రమం లో భాగంగా పాత ఎమ్మెల్యే కార్యాలయం నుండి రోడ్డు మార్గాన ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ వి సతీష్ కుమార్ రెడ్డి లు నాయకులతో కార్యకర్తలతో కలిసి నడుచుకుంటూ వెంకటేశ్వర స్వామి దేవస్థానం మీదుగా పగల గొట్టిన బస్టాండ్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి, అక్కడనుండి ఆర్డీవో కార్యాలయం చేరుకుని ఆర్డిఓ చిన్నయ్యకు వినతి పత్రాన్ని వారు అందజేశారు.



ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చాలన్నారు. రాష్ట్రంలోని175 నియోజకవర్గ లలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రాలు అందించడం జరుగుతుంద న్నారు. అందులో భాగంగా వినతిపత్రాన్ని మీకు సమర్పించి మా డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. ఉచిత బస్సు ప్రయాణం కోసం మహిళలు ఎదురు చూస్తున్నారు అన్నారు. 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి 18,000 రూపాయలు ఇవ్వాలన్నా రు. తల్లికి వందనం కార్యక్రమం కింద చదువుకునే ప్రతి విద్యార్థి కి 15 వేల రూపాయలు అందజేయాల న్నారు. రైతులకు ఏడాదికి 20 వేల రూపాయలు ఇవ్వాల్సిందే అని, నిరుద్యోగులకు



నిరుద్యోగ భృతి 3000 రూపాయలు ఇవ్వాలని, ఆయన డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కూలీలకు మూడు నెలలు గా జీతాలు పడలేదన్నారు. వారి పరిస్థితి చాలా దుర్భరంగా ఉందన్నారు. మహిళలు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా అభివృద్ధి చెందాలని అన్నారు. ఈనాడు కూటమి ప్రభుత్వంలో మహిళ లపై అత్యాచారాలు ఎక్కువే అన్నారు. ఇళ్ల స్థలాలు ఇవ్వకుంటే మహిళల ఉసురు తగులుకుంటుంద న్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యాడ్ చైర్మన్ చిన్నప్ప, మాజీ వైస్ చైర్మన్ సర్వోత్తమ్ రెడ్డి, కోడి రమణ, మాజీ డైరెక్టర్ అంబకపల్లి నారాయణ స్వామి,బాబు రెడ్డి, బలరాం రెడ్డి, చంద్రమౌళి, నాగరాజు, లక్ష్మీ ప్రసన్న, లక్ష్మీ భార్గవి, పద్మనాభ రెడ్డి, వీరారెడ్డి, సురేంద్ర రెడ్డి, శ్రీరాములు, తదితర వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో చరిత్ర సృష్టించిన రోజు

### ప్రజా విప్లవానికి నియంత పాలకులు కొట్టుకుపోయిన రోజు
### అధికారం పేరుతో ఊరేగిన ఉన్మాదాన్ని ప్రజలు తరిమికొట్టిన రోజు
### సైకో పాలనకు అంతం పలికి సంవత్సరం అయిన సందర్భంగా కేక్ కట్ చేసిన మారెడ్డి లతారెడ్డి

ప్రజాభూమి, పులివెందుల

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో జూన్ 4 చరిత్ర సృష్టించిన రోజు అని, ప్రజా విప్లవానికి నియంత పాలకులు కొట్టుకుపోయిన రోజు అని,ప్రజలుఉద్యమంలా ఓట్లేసి తిరిగి రాష్ట్రంలో ప్రజాస్వా మ్యాన్ని నిలబెట్టిన రోజు అని పులివెందుల టిడిపి ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి సతీమణి మారెడ్డి లతారెడ్డి, హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా లు అన్నారు. ఈ సందర్భంగా బుధవారం టిడిపి కార్యాలయంలో చరిత్ర సృష్టించిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి టిడిపి నాయకులకు కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉగ్రవాదంతో గాయపడ్డ రాష్ట్రాన్ని కూటమి చేతిలో పెట్టి సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనకు నాంది పలికిన రోజు జూన్ 4 అన్నారు. ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న ఘనత చంద్రబాబు నాయుడుది అన్నారు. పసుపు సైనికుల పోరాటాలు, జనసైని కుల ఉద్యమాలు, కమలనాథుల మద్దతుతో రాష్ట్రంలో గెలిచిన రోజు ఈరోజు అన్నారు. ఏడాది క్రితం ప్రజలు ఇచ్చిన అధికారాన్ని రాష్ట్ర పునర్ని ర్మాణ బాధ్యతగా భావించి ప్రతి రోజూ పనిచేస్తు న్నాం అన్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షల నెరవే ర్చేందుకు ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేసేందుకు పాలనను గాడిన పెట్టిసంక్షేమాన్ని అందిస్తూ అభివృద్ధి పదంలో నడిపిస్తున్న ఘనత చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్ర దశ దిశను మార్చేందుకు ఇచ్చిన ఏకపక్ష తీర్పుకు ఏడాది పూర్తయిన సందర్భంగా నాటి విజయాన్ని గుర్తు చేసుకుంటూ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. వచ్చే 4 ఏళ్లలో మరెన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కూటమి ప్రభుత్వం చేపడుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో తూగుట్ల సిద్ధారెడ్డి, నల్లగారి భాస్కర్ రెడ్డి, సిద్దయ్య, పెంచలయ్య, గంగాధర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## వెన్నుపోటుదారులు, దోపిడీదారులు, 420లు కలసి రోడ్లెక్కిన రోజు

### - రాష్ట్ర కల్లుగీత కార్మిక మాజీ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య
### టిడిపి హయాంలో సంక్షేమం స్పష్టంగా కనిపించింది - మామిళ్ల ఈశ్వరయ్య

ప్రజాభూమి ఒంటిమిట్ట:

"వెన్నుపోటుదారులు, దోపిడీదారులు, 420లు కలసి రోడ్లెక్కిన రోజు ఇది" అని రాష్ట్ర మాజీ డైరెక్టర్, ఒంటిమిట్ట మండల టిడిపి సీనియర్ నాయకుడు కొమర వెంకట నరసయ్య తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈరోజు స్థానిక హరిత హెూటల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వంటివారు 11 సీబీఐ కేసులు, 6 ఈడీ కేసుల్లో నిందితులుగా ఉండి, 13 ఏళ్లుగా కోర్టు బెయిల్పై తిరుగుతూ ముఖ్యమంత్రి పదవిని అందుకోవడం భారత రాజకీయ చరిత్రలో అత్యంత వ్యంగ్యాస్పదమైన అవినీతి నిదర్శనం అని విమర్శించారువైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ "వెన్నుపోటు దినం" పేరుతో చేపట్టిన నిరసన కార్యక్రమాలను ఆయన తప్పుబట్టారు. "జగన్ ఓ వెన్నుపోటుదారుడే, ఆయన పార్టీ ఈరోజు వెన్నుపోటు పేరు చెప్పడం హాస్యాస్పదం" అని విమర్శించారు. 2019లో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోయిన జగన్ ప్రభుత్వం అభివృద్ధి చూపలేదని



నరసయ్య విమర్శించారు. మద్యం మాఫియా కుంభకోణంలో ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను, వైఎస్సార్సీపీ నాయకులను ఇరికించి తాను పవిత్రుడనిపించుకునే ప్రయత్నం చేశారని ఆరోపించారు. పేదల పేరుతో పది లక్షల విలువలేని భూములను 50 లక్షల రూపాయల ధరలకు కొనుగోలు చేసి వేల కోట్లు దోచుకున్నారని, మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాభివృద్ధికి అడ్డుపడ్డారని ఆరోపించారు. పోలవరం ప్రాజెక్టును 72 శాతం పూర్తిచేసిన తరువాత మూలపడేసిన జగన్, పరిశ్రమలకు ముడుపులు అడిగే పరిస్థితి తెచ్చారని తెలిపారు.

**టిడిపి హయాంలో సంక్షేమం స్పష్టంగా కనిపించింది - మామిళ్ల ఈశ్వరయ్య**

తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే 16 వేల డీఎస్సీ పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చిందని, జూన్ మొదటి వారంలో తల్లికి వందనం కార్యక్రమం ద్వారా ప్రతి విద్యార్థికి రూ.15,000 ఆర్థిక సహాయం అందిస్తుందని ఈశ్వరయ్య వెల్లడించారు. అలాగే ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం చేస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మామిళ్ల ఈశ్వరయ్య అన్నారు. వైఎస్సార్సీపీ హయాంలో అమర రాజా వంటి సంస్థలు ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోయాయని, కొత్తగా పెట్టుబడులు రావడానికి అవకాశం లేకుండా ముడుపుల పాలన కొనసాగిందని ఆరోపించారు. వార్షిక జాబ్ క్యాలెండర్ను ప్రకటిస్తామని చెప్పిన జగన్ ప్రభుత్వం ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించకపోవడం బాధాకరమని అన్నారు. వెన్నుపోటు దినం పేరుతో నిరసన చేపట్టే పార్టీకి ప్రజల్లో మిగిలిన విశ్వాసం లేకుండా 11 సీట్లకు పరిమితం కావడమే ప్రజా తీర్పు అని స్పష్టంగా తెలిపారు. లిక్కర్ మాఫియాలో పెద్ద నాయకులు, అధికారులు జైలుకు వెళ్లడం ఖాయమని, జగన్ రెడ్డి వరుస త్వరలోనే ఉందని వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో మండల టిడిపి మాజీ అధ్యక్షులు పామూరు సుబ్రహ్మణ్యం, టిడిపి సీనియర్ నాయకులు మామిళ్ల ఈశ్వరయ్య, మామిళ్ల రామకృష్ణ, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మోసపూరితమైన హామీలతో గద్దెనెక్కిన చంద్రబాబు

### చంద్రబాబుపై చీటింగ్ కేసు పెట్టేందుకు సిద్ధమవుతున్న ప్రజలు
### వెన్నుపోటు దినం కార్యక్రమానికి భారీగా హాజరైన కార్యకర్తలు

ప్రజాభూమి, పులివెందుల

రాష్ట్రంలోని ప్రజలకు ఎన్నికల ముందు మోసపూ రితమైన హామీలను ఇచ్చి చంద్రబాబు నాయుడు గద్దెనెక్కి, హామీలను అమలు చేయడంలో ఘోరం గా విఫలం అయ్యారని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ వి సతీష్ కుమార్ రెడ్డి ఆరోపించారు. బుధ వారం వెన్నుపోటు కార్యక్రమంలో భాగంగా పాత ఎమ్మెల్యే కార్యాలయం నుండి రోడ్డు మార్గాన ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ వి సతీష్ కుమార్ రెడ్డి లు నాయకులతో కార్యక ర్తలతో కలిసి నడుచుకుంటూ వెంకటేశ్వర స్వామి దేవస్థానం మీదుగా పగలగొట్టిన బస్టాండ్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి, అక్కడనుండి ఆర్డీవో కార్యాల యం చేరుకుని ఆర్డిఓ చిన్నయ్యకు వినతి పత్రాన్ని వారు అందజేశారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో సతీష్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు చంద్రబాబు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో వైకాపా ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన వెన్నుపోటు దినం కార్యక్రమం లో భాగంగా కార్యకర్తలతో పాటు ప్రజలు కూడా భారీగా పాల్గొనడం జరిగిందన్నారు. ఇచ్చిన హామీలను ఆరు నెలలో అమలు చేయకపోతే ప్రజలు చంద్రబాబుపై 420 కేసు పెట్టేందుకు సన్నద్ధ మవుతున్నారన్నారు. సంపదను సృష్టిస్తా అని ప్ర గల్భాలు పలికిన చంద్రబాబు సంపద సృష్టించక పోగా అన్ని రాష్ట్రాలతో పోల్చుకుంటే ఆంధ్ర రాష్ట్రం వెనుకబడి పోయిందన్నారు. చంద్రబాబు,లోకేష్ బాబులు రాష్ట్రంలోని వనరులను కొల్లగొడుతున్నా రని కావాలంటే రాష్ట్రంలో సర్వే చేయించి తెలు సుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వంలో దేవాల యాలలో పూజారులతో పాటుబిచ్చగాళ్ల దగ్గర కూడా



రౌడీమామూలు వసూలు చేస్తున్నారన్నారు. అహెూబిలం దేవాలయం వద్ద భిక్షాటన చేయాలంటే డబ్బులు ఇచ్చి బిక్షాటన చేసేందుకు కూటమి నాయకుల వద్ద స్థలాలను కొంటున్నారన్నారు. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగాన్ని తెలుగుదేశం పార్టీ అమలు చేస్తుందని అందులో భాగంగా పులివెందుల వైకాపా నాయకులపై అక్రమ కేసులు బనాయించారన్నారు. టిడిపి జెండాలు తొలగిస్తే దానిపై కేసు నమోదు చేయకుండా హత్యాయత్నం కేసు నమోదు చేయడం నీచమైన రాజకీయం కాదా అని ఆయన ప్రశ్నించారు. చివరకు వాస్తవాలు తెలుసుకొని న్యాయం చేయాల్సిన పోలీసులు చూసి చూడనట్లు వ్యవహరిస్తూ కూటమి నాయకులు చెప్పిందే వేదంలా భావించటం భావ్యం కాదన్నారు. అలాగే కడపలో వందల కోట్లతో మహానాడు కార్యక్రమాన్ని నిర్వహించారని జిల్లాకి ఏమి ఉపయోగం చేశారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు గత కొన్ని నెలల కిందట ఈదురుగాలులకు పంట నష్టపోయిన రైతులకు పరిహారం కూడా ఇవ్వలేదని, అధికారంలో ఉన్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి నష్టపరిహారం అందించడం జరిగిందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి పర్యటనలో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, పర్యటనలో వైకాపా నాయకులతో పాటు ప్రజలు కూడా భారీ సంఖ్యలో పాల్గొంటున్నా రన్నారు. చంద్రబాబు ప్రభుత్వం మోసపూరితమైన ప్రభుత్వం అని, ప్రజలు అన్ని గమనిస్తున్నారని రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వైకాపా నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

## వెన్నుపోటు దినం సందర్భంగా వైయస్సార్సీపీ నిరసన కార్యక్రమం
## మార్కాపురం వైయస్సార్సీపీ ఇంచార్జి అన్నా

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం టౌన్ స్థానిక గడియారం స్తంభం సెంటర్ నందు ఉన్న వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసినివాళులర్పించారు. అనంతరం సంవత్సరం రోజులుగా కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసపూరితమైన వాగ్దానాలు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న చంద్రబాబు నాయుడు గాప్రభుత్వాన్ని నిరసిస్తూ గిద్దలూరు మాజీశాసనసభ్యులు,మార్కాపురం నియోజక వర్గ వైయస్సార్సీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు గడియార స్తంభం సెంటర్ నుండి కంభం సెంటర్,కోర్ట్ సెంటర్ మీదుగా సబ్ కలెక్టర్ ఆఫీసు చేరుకొని సబ్ కలెక్టర్ కి వినతిపత్రంఅందజేయడం జరిగింది.

## మలేరియా మాసోత్సవంలో భాగంగా అవగాహన కార్యక్రమం

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం పట్టణంలోని అరవింద గోస్ పట్టణ ఆరోగ్య కేంద్రం నందు అవగాహన సదస్సును మరియు ర్యాలీని మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ అయినటువంటి ఆర్ నాగేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిం చడం జరిగింది . ఈ కార్యక్రమంలో మలేరియాకు సంబంధించి తీసుకోవలసిన జాగ్రత్తలు దోమల నివారణ చర్యలు మరియు దోమలు వృద్ధి చెందకుండా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మురికి నీటి గుంటలు ఎప్పటికప్పుడు పూడ్చుకోవడం చెత్తాచెదారం లేకుండా చేయటం రాత్రుల పూట దోమలు కుట్టకుండా చూసుకోవడం ముఖ్యంగా వేపాకు పొగ ద్వారా దోమలు ఇండ్లలోకి రాకుండా నివారించుకోవచ్చు మరియు దోమతెరలు వాడటం ద్వారా దోమల కొట్టకుండా జాగ్రత్త పడవచ్చును అని తెలియ చేశారు ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ నాగేంద్రారెడ్డి మరియు హెల్త్ సూపర్వైజర్ కే.ఇజ్రాయిల్ మరియు ఆరోగ్య సహాయకులు ఎం సత్యనారాయణ రాజు,షేక్ అబ్దుల్ కరీం,భాస్కరరావు, సత్యనారాయణ గౌడ్ మరియు ప్రజలు పాల్గొని జయప్రదం చేసినారు.

## కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి :సంబరాలలో తెలుగు తమ్ముళ్ల





ప్రజాభూమి, రామచంద్రపురం

కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా తిరుపతి జిల్లా రామచంద్రపురం మండలం కూడలిలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి ఆధ్వర్యంలో తెలుగు తమ్ముళ్ల బాణాసంచి పేల్చి, భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా తిరుమల రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పండుగ వాతావరణం లో సంబరాలు జరుపుకోవడం చాలా సంతోషకరం అన్నారు. ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రాష్ట్రంలో, జిల్లాలో, నియోజకవర్గంలో, మన మండలంలో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయని, అలాగే సూపర్ సిక్స్ పథకాలు ప్రజలందరికీ అందుతున్నాయని, మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ 3000 నుంచి 4000, వికలాంగులకు 3000 నుంచి 6000, నడవలేని స్థితిలో ఉన్నవారికి 15000 ఇచ్చిన ఘనత మన చంద్రన్నదే అన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి అమరావతిని రాజధానిగా ప్రపంచ పటంలో నిలిపే యోధుడు మన చంద్రన్న తోనే సాధ్యమన్నారు. ముఖ్యంగా రామచంద్రపురం మండలంలో ఎమ్మెల్యే పులివర్తి నాని ఆధ్వర్యంలో సీసీ రోడ్లు, గుండోడు కణం రోడ్డు, పులవ నాయుడు కండ్రిగ నుంచి వెదురు కుప్పం కి లింక్ రోడ్డు, ఉపాధి హామీ పథకం కింద దాదాపు 5 కోట్ల మేరకు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. అభివృద్ధి సంక్షేమం సమానంగా చేసే ప్రభుత్వం మన ప్రభుత్వమని రాబోయే నాలుగు సంవత్సరాల్లో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమల్లోకి వస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జనార్దన్ చౌదరి, ఉమాపతి నాయుడు, కేశవుల నాయుడు, నరసింహారెడ్డి, గిరిధర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, మునిరామిరెడ్డి, కమలాకర్ రెడ్డి, ధనుంజయ రెడ్డి, కోటేశ్వర్ రెడ్డి, ముద్దుకృష్ణరెడ్డి, సుగుణ, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## అనుపల్లి శ్రీ గంగమ్మ తల్లికి సారె సమర్పించిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి





ప్రజాభూమి,,రామచంద్రపురం

రామచంద్రాపురం మండలం అనుపల్లి గ్రామంలో బుధవారం జరిగిన శ్రీ గంగమ్మ తల్లి జాతరకు చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు, వైకాపాచంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్, జిల్లా ప్రధాన కార్యదర్శి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి గ్రామంలో ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి పట్టు వస్త్రాలు , సారెను సమర్పించారు. ప్రతి ఏటా గ్రామాల్లో జరిగే గంగమ్మ జాతర్లకు తుమ్మలగుంట శ్రీ కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయం నుంచి పసుపు, కుంకుమ, గాజులు, వస్త్రాలతో కూడిన సారెను అందించడం ఆనవాయితీ. ఈ మేరకు అనుపల్లి గ్రామస్తుల ఆహ్వానం మేరకు సారెను తీసుకువెళ్లారు. గ్రామంలోకి విచ్చేసిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామపెద్దలు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం నడివీధిలో కొలువు దీరిన శ్రీ గంగమ్మ తల్లిని దర్శనం చేసుకుని హారతులు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామస్తులతో మమేకమైన ప్రతి ఒక్కరినీ ఆత్మీయంగా పలుకరిస్తూ జాతరలో పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీపీ బ్రహ్మానందరెడ్డి, నాయకులు నరహరి రాయల్, బాల మురళి రాయల్, నిరంజన్ రెడ్డి, శంకర్ రెడ్డి, సాంబా రాయల్, సర్పంచ్ గోవర్ధన్ యాదవ్, గ్రామ పెద్దలు, నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు

## విజయ కనకదుర్గ అమ్మవారి పండగ మహోత్సవకార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న డిప్యూటీ మేయర్ దల్లి గోవింద్ రెడ్డి

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



గాజువాక నియోజకవర్గం 65 వ వార్డ్ వాంబే కాలనీలో శ్రీ శ్రీ విజయ కనకదుర్గ అమ్మవారి పండగ మహోత్సవ కార్యక్రమానికి .... దుర్గా మల్లేశ్వరి చారిటబుల్ ట్రస్ట్ వారి ఆహ్వానం మేరకు డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరెడ్డి మరియులి 65వ వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు పాల్గొన్నారుఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఆలయ కమిటీ సభ్యులు మరియు వాంబే కాలనీ గ్రామ పెద్దలు, కూటమి సభ్యులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## రాష్ట్ర అభివృద్దే లక్ష్యంగా ఎన్ డి ఏ పాలన: ఏడాది పాలనపై డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి.

ప్రజాభూమి మార్కాపురం.

మార్కాపురం రాష్ట్ర ప్రజల సంక్షేమం మరోవైపు అభివృద్ధే లక్ష్యంగా ఎన్ డి ఏ పాలన కొనసాగుతుందని బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్రా రెడ్డి అన్నారు. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ ఏలూరి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల జగన్ పాలన కాలంలో రాష్ట్రం అదోగతి పాలైనందని విమర్శించారు.జగన్ పాలన వలన ఎంతో నష్టపోయిన రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టడానికి ఎంతో సమయం పడుతుందని,అయితే మోడీ సహకారంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో పరిపాలనలో నూతన సంస్కరణలతో ముందుకు సాగుతున్నారని అన్నారు. అన్ని రంగాలలో వెనుకబడిన పశ్చిమ ప్రకాశానికి జీవనాధారమైన పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ పనుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధి తో ఉందని ఆయన గుర్తు చేశారు. ఈ ప్రాజెక్టు




నిర్మాణం పూర్తయితే 4 లక్షల 32 ఎకరాలకు సాగునీరు, 16 లక్షల మంది ప్రజలకు డ్రింకింగ్ వాటర్ తో పాటు ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలలో 32 మండలాలు సస్యశ్యామలం అవుతాయని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో రైల్వేస్టేషన్ల ను ఆధునికరించేందుకు వేల కోట్ల రూపాయల నిధులను కేటాయించడం జరిగిందని, అందులో భాగంగా అమృత భారత్ పథకం కింద మార్కాపురం, గజ్జలకొండ, దొనకొండ, గిద్దలూరు తదితర రైల్వే స్టేషన్లో కోట్ల రూపాయలు నిధులతో ఆధునికరణ నిర్మాణ పనులు జరుగుతున్నాయని ఆయన గుర్తు చేశారు.దొనకొండ ప్రాంతంలో ప్రభుత్వ భూములు వేల సంఖ్యలో ఉన్నాయని, కావున అక్కడ పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.మోడీ గత 11 సంవత్సరాల పరిపాలన కాలంలో దేశంలో అనేక వినుత్న రీతిలో సంస్కరణలను తీసుకొచ్చారని దాని ఫలితంగా దేశ ఆర్థిక అభివృద్ధి గణనీయంగా పెరిగిపోయిందని అన్నారు.అంతర్జాతీయ స్థాయిలో మన దేశ ఆర్థిక వ్యవస్థ జపాన్ ను దాటి నాలుగవ స్థానం ఆక్రమించడం హర్షనీయమని అన్నారు.మోడీ పాలన అంతర్జాతీయ సమాజానికి నేడు మార్గదర్శకము అయిందని అన్నారు. ప్రజలకు ఎన్ డి ఏ కూటమి వెన్నుపోటు అని వైసిపి పేర్కొనడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ప్రజలకు అసలు సిసలైన వెన్నుపోటు పొడిచింది ఒక్క జగన్మోహన్రెడ్డి మాత్రమేననిబిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్రా రెడ్డి అన్నారు.ఈ విలేకరుల సమావేశంలో నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి పివి కృష్ణారావు, జిల్లా బిజెపి అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి, పట్టణ పార్టీ అధ్యక్షులు పి ఆంజనేయులు, పార్టీ నాయకులు మద్దెల లక్ష్మీదేవి, జీవీ రెడ్డి పాల్గొన్నారు.

## చంద్రగిరిలో హోరెత్తిన వైఎస్ఆర్సీపీ శ్రేణుల నిరసన..!

**వందలాదిగా తరలి వచ్చిన పార్టీ నేతలు, కార్యకర్తలు..**
**క్లాక్టవర్ నుంచి తహశీల్దారు కార్యాలయం వరకు భారీ ర్యాలీ..**
**కూటమి ప్రభుత్వ మోసాలను ఎండగట్టిన మోహిత్ రెడ్డి..**

ప్రజాభూమి, చంద్రగిరి:

వైఎస్ఆర్సీపీ అధినేత జగన్మోహన్రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు చంద్రగిరి నియోజకవర్గం కేంద్రంలో ఆ పార్టీ సమన్వకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పార్టీ శ్రేణులతో కలసి పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ చేపట్టారు. బుధవారం ఉదయం 10.30గంటలకు క్లాక్టవర్ వద్ద ప్రారంభమైన ర్యాలీ 12గంటలకు తహశీల్దారు కార్యాలయం వద్దకు చేరుకుంది. వెన్నుపోటు దినం నిసనకు పెద్ద ఎత్తున పార్టీ నేతలు, కార్యకర్తలు తరలిరావడంతో వీధులన్నీ వైఎస్ఆర్సీపీ జెండాలు పట్టుకున్న కార్యకర్తలతో నిండి పోయాయి. జగనన్న నాయకత్వం వర్ధిల్లాలి.. చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. గత ఏడాది ఎన్నికలకు ముందు అబద్ధపు మాటలతో అడ్డగోలుగా ప్రచారం చేసి సూపర్ సిక్స్, సూపర్ సెవన్ అంటూ ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేసుకుని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఏడాది గడిచినా ఒక్క హామీని కూడా అమలు చేయకుండా ప్రజలకు వెన్నుపోటు పొడిచిందని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి విమర్శించారు. బూటకపు మేనిఫెస్టోను తెచ్చి అధికారంలోకి వచ్చాక దానిని అమలు చేయడానికి ఆర్థిక పరిస్థితి బాగోలేదంటూ కబుర్లు చెప్పి మేనిఫెస్టోను



మూల పడేశారన్నారు. ముఖ్యంగా మహిళా శక్తి పేరుతో ఆడపడుచులకు ఇచ్చిన హామీలను తల్లికి వందనం, ఆడబిడ్డ నిధి, ఉచితబస్సు వంటి పథకాలను అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో ఇస్తానని చెప్పిన చంద్రబాబు ఆ అక్క చెల్లెమ్మలకు వెన్నుపోటు పొడిచి తాను అధికారాన్ని అనుభవిస్తున్నారన్నారు. . ప్రభుత్వమే తప్పు చేసినా, సామాన్య ప్రజలకు అన్యాయం జరిగితే ప్రశ్నిస్తానన్న పవన్ కల్యాణ్ సామాన్యులకు ఇంత అన్యాయం జరుగుతుంటే ఎందుకు ప్రశ్నించలేదో చెప్పాలన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా నెరవేర్చకుండానే విజయోత్సవ సంబరాలు చేసుకోవడం చూస్తుంటే పవన్ కల్యాణ్ మాటలకు, చేతలకు పొంతనలేకుందన్నారు. చంద్రగిరి ఎమ్మెల్యేగా నాని ఏడాది పాలనలో అవినీతి, అక్రమాలు, ఆక్రమణలు, వైఎస్ఆర్సీపీ నాయకులపై దాడులు, దౌర్జన్యాలు, ఆస్తుల విధ్వసాలతో సాగిందని, సామాన్య ప్రజలకు కన్నీళ్లు, కష్టాలు తప్ప ఏటువంటి మేలు జరగలేదన్నారు. ఓట్లు వేసిన ప్రజలకు వెన్నుపోట్లు పొడవటం తప్ప ఏమీ చేయలేదని మండిపడ్డారు.



**పండుగలు వస్తున్నాయ్ సరే.. ఉచిత బస్సు ఏదీ...?**

మహిళలకు ఉచిత బస్సు కల్పిస్తానని మాట చెప్పిన కూటమి ప్రభుత్వం ఇప్పటి వరకు ఆ ఊసే ఎత్తలేదు. ఉగాది నుంచి ఉచిత బస్సుల అమలు చేస్తామని ఓ మంత్రి చెబుతాడు.. ఆ పండుగ అవగానే మరో మంత్రి మీడియా ముందుకు వచ్చి దీపావళి నుంచి వస్తుందంటారు.. ఆ పండుగ పోతుంది.. ఆ తరువాత మరొకరు వచ్చి సంక్రాంతికి తప్పకుండా అమలు చేస్తామని చెబుతారు.. ఆపండుగా పోయింది.. ఇలా పండుగలు వస్తున్నాయ్.. పోతున్నాయ్.. మరి మహిళలకు ఉచిత బస్సు ఇప్పటికీ రాలేదు.. అని చెవిరెడ్డి మోహిత్రెడ్డి చమత్కారంతో విమర్శలు చేయడం పార్టీ నేతలు, కార్యకర్తలు అందరినీ ఆకట్టుకోగా ప్రజలను ఆలోచింప చేసింది. చివరగా చంద్రగిరి తహశీల్దారు శివరామసుబ్బయ్యకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల నుంచి వచ్చిన పార్టీ సీనియర్లు, ప్రజాప్రతినిధులు, అనుబంద విభాగాల కమిటీ నేతలు, పంచాయతీ పార్టీ నాయకులు, జగనన్న అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నమ్మించి మోసం చేసిన చంద్రబాబు-సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలి

**-నిరసన ర్యాలీలో వైసిపి నియోజక వర్గ ఇన్చార్జ్ దీపికా వేణురెడ్డి**

ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఎన్నికల్లో సూపర్ సిక్స్ పథకాల పేరుతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చాక ఆ హామీలను అమలు చేయకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు మోసం చేశారని నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ దీపికా వేణురెడ్డి ఆరోపించారు. వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు వెన్నుపోటు దినం కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణంలో వేలాది మందితో కలిసి నైసిపి నాయకులు అంబేద్కర్ సర్కిల్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం తహసీల్దార్ వెంకటేష్ కు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని వినతిని అందించారు. ఈ సందర్భంగా దీపికా వేణురెడ్డి కూటమి ప్రభుత్వం ఏడాది పాలన అంతా ప్రచారానికే సరిపోయిందని విమర్శించారు. ఎండియు వాహనాలను




రద్దు చేయడం దారుణ మన్నారు. వైసిపి పాలనలో అమలు చేసిన పథకాలను రద్దు చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందని దుయ్యబట్టారు. రెడ్ బుక్ రాజ్యాంగాన్ని పక్కన పెట్టి రాష్ట్ర ప్రజలకు కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘనీ, మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చౌళూరు మధుమతి రెడ్డి, రాష్ట్ర కురుబ వర్కింగ్ ప్రెసిడెంట్ శివ, జిల్లా ఉపాధ్యక్షులు, ఎంపీపీ పురుషోత్తం రెడ్డి, రాష్ట్ర యువజన విభాగం సంయుక్త కార్యదర్శి ముదిరెడ్డిపల్లి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు నాగమణి, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు మహేష్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి శివశంకర్ రెడ్డి, జిల్లా బూత్ కమిటీ అధ్యక్షులు లోకేష్ వాల్మీకి, జిల్లా కార్యదర్శులు తిప్పేరుద్రయ్య, కొత్తపల్లి శ్రీనివాస రెడ్డి, మణేసముద్రం గిరి, దిలీప్, మండల కన్వీనర్లు సంతేబిదనూరు రాము, రామకృష్ణా రెడ్డి, నిసార్ అహ్మద్, పలువురు కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు, పార్టీ అనుబంద సంఘాల నాయకులతో పాటు వేలాది మంది వైసిపి అభిమానులు పాల్గొన్నారు.




## భోజనం ఏజెన్సీ నిర్వాహకులు మెనూ తప్పక పాటించాలి

**- ఏజెన్సీ నిర్వాహకుల శిక్షణలో ఎంఈఓ గంగప్ప**

ప్రజాభూమి, హిందూపురం టౌన్

పట్టణ, రూరల్ మండల వ్యాప్తంగా ఉన్న వివిధ పాఠశాలల భోజన ఏజెన్సీ నిర్వాహకులు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ తప్పక పాటిస్తూ విద్యార్థులకు రుచికరమైన భోజనాన్ని అందించాలని ఏజెన్సీ నిర్వాహకులకు మండల విద్యాశాఖ అధికారి గంగప్ప సూచించారు. బుధవారం పట్టణంలోని అజీజియా పాఠశాలలో ఏజెన్సీ నిర్వాహకులు, సహాయకులకు భోజనం ఎలా ఉండాలి, ఎలా చేయాలి అని అంశంపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు గంగప్ప, ప్రసన్న లక్ష్మీ లు మాట్లాడుతూ, ఏజెన్సీ నిర్వాహకులు సంపాదన కోసం కాకుండా సేవా దృక్పథంతో ఏజెన్సీని నిర్వహించాలన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని మెనూ నిర్దేశించిందని, దాని ప్రకారంగానే విద్యార్థులకు భోజనాన్ని వండి, వడ్డించాలన్నారు. ఇందులో ఎవరు నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం సి ఆర్ పి లు ప్రవీణ్, కౌశిఫ్ ఖాన్ ల ఆధ్వర్యంలో భోజన ఏజెన్సీ నిర్వాహకులకు వంట వంట చేయడంపై పోటీలు నిర్వహించారు. ఇందులో పాఠశాల భోజన ఏజెన్సీ నిర్వాహకులు అజ్మతుల్లా ఖాన్ కు



ప్రథమ స్థానంలో నిలిచారు. ద్వితీయ స్థానంలో ఆర్టీసీ కాలనీ పాఠశాల భోజన ఏజెన్సీ నిర్వాహకులు గీత, తృతీయ స్థానంలో ముద్దిరెడ్డిపల్లి బాలుర పాఠశాల ఏజెన్సీ నిర్వాహకులు కీర్తి, నాలుగువ స్థానంలో మోడల్ స్కూల్ ఏజెన్సీ నిర్వాహకులు ప్రభాకర్ రెడ్డి నిలిచారు. వీరికి బహుమతులను ఎంఈఓ లు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సామ్రాజ్యం, సి ఆర్ టి లతోపాటు ఏజెన్సీ నిర్వాహకులు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH.and Published from D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH Editor :A.RAMAMOHANREDDY,CELL: 9502116677